STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 65 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 18 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

### సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

### ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం



ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు.140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. 04

### ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



## హస్తగతం

### ముగిసిన పంచాయితీ సమరం

### మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం

### బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్

- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి

**హైదరాబాద్, డిసెంబర్ 17:** తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1850, భారత రాష్ట్ర సమితి 960, భాజపా 180, ఇతరులు 390 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా.. అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది.

మిగతా 2 లో

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

### ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

- తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బీఆర్ఎస్ సభ్యులే
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. 02



## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

### స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సీఎం

02

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



## కారు బీభత్సం

ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



2

## కొత్త డిస్కమ్‌కు ఆమోదం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి



- ప్రాయోజిత పథకాల్లో వెనకబాటు సరికాదు
- కేంద్ర నిధుల వినియోగంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులు, మంత్రులకు దిశానిర్దేశం

కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) కింద రాష్ట్రానికి కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకపో వడంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా రూ.6,252 కోట్లు ఖర్చు చేయకుండా మిగిలిపోవడంపై అధికారులను ఆయన నిలదీశారు. రాబోయే జనవరి 15వ తేదీలోగా నూటికి నూరు శాతం ఖర్చు చేయాలని గట్టిగా ఆదేశించారు.

**అమరావతి :** కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి

మిగతా 5 లో



## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం

.. వివరాలు 2లో



## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

.. వివరాలు 2లో

## సిరిసిల్ల గడ్డ మరోసారి గులాబీ అడ్డా

### 117 పంచాయితీల్లో 80 స్థానాలు కైవసం చేసుకున్న బీఆర్ఎస్

రెండు దశాబ్దాల బంధం చెక్కుచెదరలేదు: కేటీఆర్

03



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి



03

- గ్రామపాలన పడకేయడంతో ఒటుతో సమాధానం
- తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో కారు బీభత్సం

**ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**

**హైదరాబాద్, డిసెంబర్ 17:** మైలార్‌దేవ్‌పల్లిలో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని దుర్గానగర్‌లో బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఇన్నోవా కారు మితిమీరిన వేగంతో వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా అదుపుతప్పి అత్యంత వేగంగా వెళ్లి రోడ్డు పక్కన ఉన్న దుప్పట్లు, రగ్గులు అమ్ముకునే దుకాణంలో నిద్రిస్తున్న తండ్రి, కుమారులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి ప్రభు మహారాజ్, సోదరుడు సత్తునాథ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఉస్మానియా హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ప్రభు మహారాజ్ జీవనోపాధి నిమిత్తం ఉత్తరప్రదేశ్ నుంచి వలస వచ్చి హైదరాబాద్ నగరంలోని మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో రోడ్డు పక్కన దుప్పట్లు, రగ్గులు అమ్ముకుంటు జీవితం గడుపుతున్నాడు. ఇన్నోవా కారు ఈరోజు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ నుండి సంతోష్‌నగర్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అయితే కారులో మొత్తం ఆరుగురు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఆరుగురిలో ముగ్గురు పరారు కాగ.. మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సిసిటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 22న సర్పంచుల ప్రమాణ స్వీకారం

**20 నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, డిసెంబర్ 17:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

**పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల**

**అమరావతి, డిసెంబర్ 17:** మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జితో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్ట్రీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్ట్రీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

**జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

# కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, డిసెంబర్ 17:** విద్యుత్‌శాఖలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ డిస్కంను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడో డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను బుధవారం విడుదల చేసింది. వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణ, అలాగే ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం ఈ డిస్కం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త డిస్కం పని చేయనుంది. దీనివల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాల అమ లును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుపై గతంలోనే కేబినేట్‌లో నిర్ణయించారు. దీనిద్వారా విద్యుత్ వినియోగాన్ని లెక్క కట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

# మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం

**హైదరాబాద్, డిసెంబర్ 17:** తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది.



మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

**పలు చోట్ల స్వల్ప ఘర్షణలు**

పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

**ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు**

**తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బీఆర్ఎస్ సభ్యులే**

**అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు**

**హైదరాబాద్, డిసెంబర్ 17:** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం



శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

**హైకోర్టులో సవాల్ చేస్తాం: బీఆర్ఎస్**

**హైదరాబాద్, డిసెంబర్ 17:** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.



# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

**ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సీఎం**


**హైదరాబాద్, డిసెంబర్ 17:** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్-పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

**ఏర్పాట్లను ఆరా తీసిన సీఎస్ రామకృష్ణారావు**



**హైదరాబాద్, డిసెంబర్ 17:** భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో ఈ నెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీకి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్‌ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్‌లో రాత్రి బస చేస్తారు. 21వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

- గ్రామపాలన పడకేయడంతో ఒటుతో సమాధానం
- తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు



**సిద్దిపేట, డిసెంబర్ 17:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ ప్లలెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. ప్లలెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా ప్లలెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# సిరిసిల్ల గడ్డ మరోసారి గులాబీ అడ్డా

- 117 పంచాయతీల్లో 80 స్థానాలు కైవసం చేసుకున్న బీఆర్ఎస్
- అధికారంలో ఉన్నా చతికిలపడ్డ కాంగ్రెస్
- ప్రగల్భాలకే పరిమితమైన బీజేపీ
- రెండు దశాబ్దాల బంధం చెక్కుచెదరలేదు: కేటీఆర్

**సిరిసిల్ల, డిసెంబర్ 17:** సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అద్భుత విజయాన్ని నమోదు చేసింది. సిరిసిల్ల గడ్డ మరోసారి గులాబీ అడ్డా అని రుజువైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 117 గ్రామ పంచాయతీలకు గాను బీఆర్ఎస్ మద్దతుదారులు ఏకంగా 80 స్థానాల్లో ఘన విజయం సాధించి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరిగిన ఈ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ అధికార దుర్వినియోగం, బల ప్రయోగానికి పాల్పడినా కేవలం 24 పంచాయతీల్లోనే గెలుపొందగలిగిందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఇక బీజేపీ మాత్రం కేవలం 13 గ్రామ పంచాయతీల్లో మాత్రమే తమ మద్దతుదారులను గెలిపించుకోగలిగింది.



ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందిస్తూ,

"గత రెండు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీతో ఉన్న అనుబంధం ఎంత బలమైనదో ఈ ఫలితాలు మరోసారి స్పష్టం చేశాయి. ఉద్యమ పార్టీగా ఉన్నా, అధికార పార్టీగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండానే గుండెల్లో పెట్టుకున్నారు" అని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కేటీఆర్, ఎన్నికల కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులందరికీ అభినందనలు తెలియజేశారు. "అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా, బీజేపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టి బీఆర్ఎస్‌పై నమ్మకం ఉంచిన సిరిసిల్ల ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### సిరిసిల్లలో కాంగ్రెస్ దయనీయ స్థితి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్లలో ఘోర పరాజయం చవిచూసింది. కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు కేవలం 24 స్థానాలకు మాత్రమే పరిమితమయ్యారు. దాదాపు 50కి పైగా గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయి మూడో స్థానానికి పరిమితమయ్యారు. ముఖ్యంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సొంత మండలమైన ముస్తాబాద్‌లోనే ఆ పార్టీ కేవలం మూడు పంచాయతీల్లో మాత్రమే గెలుపొందడం గమనార్హం.

### బీజేపీ ప్రగల్భాలకు చెక్

సిరిసిల్లలో మెజారిటీ స్థానాలు గెలుస్తామని బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన ప్రకటనలు క్షేత్రస్థాయిలో పూర్తిగా తేలిపోయాయని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ప్రజలు బీజేపీని పూర్తిగా తిరస్కరించారని, కేవలం 13 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు నామమాత్రపు పోటీకి పరిమితమై ఓటమి పాలయ్యారని తెలిపారు. సిరిసిల్లలో బీజేపీకి రాజకీయ ఉనికి లేదని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు.

# పసుపు రైతాంగం కోసం టర్మరిక్ సమ్మిట్ బాటలు వేయాలి

- రైతు ఆధారిత పథకాలపై మేధోమథనం అవసరం
- గిట్టుబాటు ధర బాధ్యత టర్మరిక్ బోర్డే తీసుకోవాలి
- వ్యవసాయ ఉత్పత్తులే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక
- టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ 2025లో మంత్రి తుమ్మల




**హైదరాబాద్, డిసెంబర్ 17:** దేశంలో పండే పసుపును ప్రపంచ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టి చర్యలు అవసరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లో సీఐఐ తెలంగాణ, నేషనల్ టర్మరిక్ బోర్డు సంయుక్తంగా నిర్వహించిన టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్%-%2025లో పాల్గొన్న ఆయన, పసుపు రైతుల సంక్షేమం, విలువ జోడింపు, ఎగుమతుల అవకాశాలపై విస్తృతంగా ప్రసంగించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించిన అగ్రి వెర్షన్ 2047ను మంత్రి గుర్తుచేశారు. వ్యవసాయాన్ని కేవలం సంక్షేమ రంగంగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజన్‌గా ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈ అగ్రి విజన్‌లో పసుపు కీలక పాత్ర పోషించాల్సి ఉ ఒదన్నారు. పసుపు మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమని పేర్కొన్న మంత్రి, వంటింటికే పరిమితం కాకుండా మెడిసిన్, న్యూట్రాస్యూటికల్స్, ఫంక్షనల్ ఫుడ్స్ రంగాల్లో పసుపు వినియోగం వేగంగా పెరుగుతోందని చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా పసుపు సాగులో భారత్ అగ్రస్థానంలో ఉంది. పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి. పసుపు అధికంగా పండే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఆర్మూర్ పసుపుకు జీఐ ట్యాగ్ రావడం తెలంగాణ రైతులకు గర్వకారణం" అని మంత్రి తెలిపారు. నిజామాబాద్ రైతుల చిరకాల ఆకాంక్ష మేరకు నేషనల్ టర్మరిక్ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, అది పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బోర్డు కేవలం కార్యాలయ పరిమితుల్లో కాకుండా, రైతులకు పాలసీ దిశానిర్దేశం చేసే సంస్థగా పనిచేయాలని, పరిశోధనను రైతు పొలాలకు తీసుకెళ్లాలని, మార్కెటింగ్, బ్రాండింగ్, ఎగుమతుల్లో నాయకత్వం వహించాలని కోరారు. తెలంగాణలో అనుకూల వాతావరణం, కష్టపడే రైతులు ఉన్నప్పటికీ ధరల హెచ్చుతగ్గుల కారణంగా పసుపు సాగు విస్తీర్ణం తగ్గుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక క్వింటా పసుపు ఉత్పత్తికి రూ.8,000%-%9,000 వరకు ఖర్చవుతుండగా, మార్కెట్ ధరలు రూ.12,000 అటుఇటుగా మాత్రమే ఉండటం రైతులను నిరుత్సాహపరుస్తోందన్నారు. నేషనల్ టర్మరిక్ బోర్డు విజన్ 2047కు అనుగుణంగా పనిచేసి ధరల స్థిరత్వం, ముందస్తు మార్కెట్ సంకేతాలు రైతులకు అందించాలని సూచించారు. ప్రామాణిక మాయిశ్చర్ మీటర్లు, ఒకే రకమైన తేమ ప్రమాణాలు, పారదర్శక మార్కెట్ వ్యవస్థ అమలు చేయాలని అన్నారు. అధిక కర్క్యుమిన్ రకాలను రైతులకు అందించడం, నాణ్యమైన టెస్టింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా ప్రపంచ ప్రమాణాలకు తగ్గ పసుపు ఉత్పత్తి సాధ్యమవుతుందని చెప్పారు. అప్పుడు మాత్రమే తెలంగాణ పసుపు అంతర్జాతీయ మార్కెట్లలో నిలదొక్కుకుంటుందని స్పష్టం చేశారు. విజన్ 2047 ప్రకారం ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్‌లో పసుపును భాగం చేయాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వంటి పంటల్లో చెట్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో పసుపును అంతరపంటగా సాగు చేయడం ద్వారా తక్కువ రిస్క్‌తో అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. రైతులు ముడి పసుపు విక్రయానికే పరిమితం కాకుండా విలువ జోడింపుపై దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. పసుపు ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి న్యూట్రాస్యూటికల్స్, ఇమ్యూనిటీ ఉత్పత్తులు, కాస్మోటిక్స్, కర్క్యుమిన్ ఎక్స్‌ట్రాక్షన్ వంటి రంగాల్లోకి వెళ్లాలని సూచించారు. దీనివల్ల డిమాండ్ పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టర్మరిక్ బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, వ్యవసాయ శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, టర్మరిక్ బోర్డు సెక్రటరీ భవానీ శ్రీ, సీఐఐ తెలంగాణ చైర్మన్ శివప్రసాద్ రెడ్డి, అగ్రి యూనివర్సిటీ మాజీ వీసీ ప్రవీణ్ రావు, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గంగాధర్, సింథైట్ ఇండస్ట్రీస్ స్ట్రాటజిక్ సోర్సింగ్ హెడ్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవనం

### పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**హైదరాబాద్, డిసెంబర్ 17:** రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్‌అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులు, సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు. 'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷–లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# పంచాయతీ పోలింగ్ సరళిపై సీఎస్, డీజీపీ సమీక్ష

### ఎన్నికల కమిషనర్‌తో కలిసి వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలన

### వెబ్ టెక్నాలజీతో ఎన్నికల్లో పారదర్శకత మరింత పెరుగుతుంది: సీఎస్



**హైదరాబాద్, డిసెంబర్ 17:** రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో వెబ్‌కాస్టింగ్ వంటి ఆధునిక టెక్నాలజీని మరింత విస్తృతంగా వినియోగించి ఎన్నికలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో టెక్నాలజీ వినియోగం వల్ల గ్రామాల్లో శాంతిభద్రత సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం పెరిగి పోలింగ్ శాతం మరింత మెరుగవుతుందని ఆయన పేర్కొన్నారు. మొదటి, రెండో విడతలతో పోలిస్తే మూడో విడతలో పోలింగ్ శాతం పెరిగే అవకాశముందని సిఎస్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీజన, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మందా మకరందం తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజల్లో కేసీఆర్ సీఎం కావాలన్న ఆకాంక్ష

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం: హరీష్ రావు

**సిద్దిపేట, డిసెంబర్ 17:** కేసీఆర్ సీఎం కావాలని.. బీఆర్ఎస్ మళ్లీ రావాలని ప్లలె ప్రజలు తీర్పునిచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాని తెలిపారు. సిద్దిపేట జిల్లా నాంచారుపల్లి బీజేపీ సర్పంచ్ నరసింహారెడ్డి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దకోడూరుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కపట నాటకాలకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు.. అది సబ్‌కా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. పేదల పథకాలకు ఎసరుపెట్టే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. మహిళలకు రూ.55 వేలు, వృద్ధులకు రూ.44 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు.

# భూపాలపల్లిలో కూలిన చెక్ డ్యామ్

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 17:** మల్హార్ రావు మండలం వల్లెకుంట గ్రామ పరిసరాల్లో మానేరుపై నిర్మించిన చెక్ డ్యాం కొద్దిమేర కూలిపోయింది. 10 మీటర్ల మేర చెక్ డ్యాం గోడ కూలింది. ఫలితంగా నీరంతా దిగువకు వృథాగా పోతోంది. ఘటన జరిగిన సమయంలో చేపలు పడుతున్న ఇద్దరు మత్స్యకారులు ప్రవాహ ఉధృతికి కొద్దిదూరం కొట్టుకుపోయారు. తర్వాత ఈదుకుంటూ ఒడ్డుకు చేరడంతో వారికి ప్రాణాపాయం తప్పింది.

# ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

## ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్–ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా




ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# ఆందోళనకరంగా రూపాయి పతనం!

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది. ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92–94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500–69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.



# ఆధార్ డేటా సురక్షితం

## పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్– ఇన్– డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

## టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

## 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్‌ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బంగ్లా నేత ప్రేలాపనలు

## రెచ్చగొట్టే వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం ● బంగ్లా హైకమిషనర్‌కు సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్(7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని హస్నాత్ అబ్దుల్లా బహిరంగంగా హెచ్చరించారు . ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు భారత్ సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హమీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్– బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే.. వీటిని ఎప్పటికప్పుడు భారత్ ఖండిస్తూనే ఉంది.



# ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు

## క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన

**ముంబై, డిసెంబర్ 17 :** ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పుణెలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో చవాన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ మొదటి రోజే భారత్ యుద్ధ విమానాలను పాక్ కూల్చేసిందని సంచలన కామెంట్స్ చేశారు. తాజాగా తన వ్యాఖ్యలను ఆయన సమర్థించుకున్నారు. తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని తేల్చి చెప్పారు. దీంతో, బీజేపీ నేతలు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చవాన్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, బీజేపీ నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి

ఖర్చు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పెండింగులో ఉన్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు లోకేష్ వివరించారు . పీఎంఏవై-అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలనని మంత్రి కొలుసు పార్థసారధిని సీఎం ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. తద్వారా పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు. ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖల వద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్ధంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఏంటీ? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చున్నారు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్



నిధులు, రాష్ట్ర కృషీ వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధులు లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..? ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24,513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ. 30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్ లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బ్జడెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలు పెడతాయన్నారు. 63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్ డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి.' అని మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీరియస్

**అమరావతి :** జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు. ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియజేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షించాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మనం ఏ పనిచేస్తున్నా వివరాలు సమగ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అనుకున్న సమయానికి లక్ష్యాలు నెరవేరేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. పలు అంశాలపై కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. నిరంతరం నేర్చుకునే పనిలోనే ఉండాలి. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం. చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. మెరుగైన ఫలితాలు వచ్చే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నా. నిర్దేశిరచిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలా పనిచేస్తున్నాం అనేది ముఖ్యం. మనం చేసే పని వల్ల ప్రజలు మనతో కలిసి వస్తున్నారా? లేదా? అనేది గమనించాలి. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కోర్టు కేసులను దాటుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంతకుముందు డీఎస్సీ పెట్టాం.. దానికి కూడా ఇలాగే గందరగోళం సృష్టించారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమంటే అధికారాలు దుర్వినియోగం కాదు.. సద్వినియోగం కావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

**అమరావతి :** వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్ధ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

మొదటి పేజీ తరువాయి

ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

మొదటి పేజీ తరువాయి



చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్ధాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్టానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు గౌరవించాలి.. కావాలి అంటే క్రెడిట్ నువ్వే తీసుకో. చంద్రబాబుకి క్రెడిట్ చోరీ చెయ్యడం అలవాటే కదా. చంద్రబాబు ఈ వయసులో ప్రజల ఉసురు పోసుకోవద్దు.. నిర్ణయం మార్చుకో. మిగిలిన రంగాల్లో ప్రైవేటీకరణ వేరు.. మెడికల్ కాలేజీలు వేరు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే. రోడ్లు పీపీపీలో జరుగుతున్నాయి, అందుకే టోల్ టాక్స్ భారీగా వసూల్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వస్తుంటే చార్జీల కంటే టోల్ టాక్స్ ఎక్కువ అవుతుంది. ప్రజలు సంతకాలు చేశారో లేదో ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోండి. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం మంత్రులకి ఉందా?' అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

### పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల

**అమరావతి :** మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైల్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పీల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ లేదా మెజిస్టేట్రని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

## ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం



**విజయవాడ :** ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలోనే గణతంత్ర వేడుకలు

**అమరావతి :** గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు రాయపూడి సీఆర్డీఏ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఆర్డీఏకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# అభివృద్ధికి బాటలు వేయండి. సహకారం అందిస్తాం

● డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**పెద్దముల్ మండలం, డిసెంబర్,17(సమయం న్యూస్) :** కొత్తగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధికి బాటలు వేయాలని తమ వంతుగా పూర్తి సహకారం ఉంటుందని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దముల్ మండల పర్యటనలో భాగంగా నూతనంగా సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిచిన డివై నర్సింలు ఆయనకు స్వాగతం పలుకారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివై నరసింహులు తో పాటు వార్డు సభ్యులు నాగభూషణం తదితరులను ఆయన శాలువాలతో సన్మానించారు మిఠాయిలు తినిపించారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. గతంలో పెద్దెముల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు అందించామని , ఇప్పుడు కూడా అవసరమైన నిధులను మౌలిక సదుపాయాలకు అందిస్తామని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి పేదకు అందాలని ఆయన అన్నారు.డివై నర్సింలు సైతం మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తనకు అండగా నిలవాలని కోరారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఘాజీపూర్ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, నాగభూషణం, దాసరి సాయిలు, రంగయ్య తదితరులు ఆయనతో ఉన్నారు.


## భక్తితోనే సత్ప్రవర్తన : డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**పెద్దముల్ మండలం, డిసెంబర్,17(సమయం న్యూస్) :** ప్రతి వ్యక్తి భక్తి భావం పెంచుకోవాలని తద్వారా సత్ప్రవర్తన, పరోపకారం తదితర సామాజిక లక్షణాలు అలవాడతాయని తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.తాండూరు నియోజకవర్గంపెద్దెముల్ లో జితేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి పూలు వేసి తన భక్తిని ఆయన చాటుకున్నారు. అయ్యప్ప పడి పూజ ఎంతో ధన్యమని చెప్పారు. మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఘాజీపూర్ నారాయణరెడ్డి, సర్పంచ్ డివై నరసింహులు,సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి ,సహకార సంఘం మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్ రెడ్డి, డైరెక్టర్ రవిశంకర్, మాజీ సర్పంచులు గోపీనాయక్ పాండ్యా నాయక్ బుద్ధారం వెంకటయ్య, సీనియర్ నాయకులు రాములు నాయక్, కందనేలి మధుసూదన్ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, అంజిల్ రెడ్డి, నారాయణ గౌడ్,వార్డు సభ్యులు, వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత మున్సిపల్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి





**తాండూరు.మున్సిపల్, డిసెంబర్,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో రోడ్ల వెంబడి ఆక్రమణలు చేసిన వారు వెంటనే తొలగించుకోవాలని తాండూర్ మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి తెలిపారు.బుధవారం తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన ఆక్రమణదారులతో మాట్లాడుతూ మూడు రోజులలో ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. మూడు రోజుల్లో స్వచ్ఛందగా తొలగించకపోతే మున్సిపల్ మున్సిపల్ సిబ్బందితో తొలగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు సంబంధించి శానిటేషన్, వీధి దీపాలు, మంచినీటి సరఫరాలకు సంబంధించి వార్డల్లోని ప్రధాన ప్రాంతాల్లో సంబంధిత ఏరియా ఇన్చార్జి ఫోన్ నెంబర్లను గోడల పై రాయించడం జరిగిందని అట్టి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను తెలపాలని అక్కడ కూడా కాని పక్షంలో కార్యాలయంలో ఉన్న రిజిస్టర్ యందు వివరాలను నమోదు చేయాలని ప్రజలకు కమిషనర్ సూచించారు. అప్పటికి స్పందించకపోతే ఆ పైనున్న అధికారులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు. 36 వార్డులోని ప్రజలు వారి ఏరియాలో ఉన్న అధికారికి చెప్తే సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని ఉద్దేశంతో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆయన వెంట టౌన్ ప్లానింగ్ అధికారులు వంశీధర్, నరేష్, ప్రియా, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, ఉమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 18 నుంచి 22 వరకు రేషన్ షాపులలో బియ్యం లభ్యం

● అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, డిసెంబర్ 16 : ( సమయం న్యూస్ ) :** ఈ నెల 18 నుంచి 22 వరకు రేషన్ షాపులలో బియ్యం లభ్యత ఉంటుందని, లబ్ధిదారులు బియ్యం పొందాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టబిలిటీ బియ్యం సంబంధించి ఖమ్మం జిల్లాకు 446.282 మెట్రిక్ టన్నులు కేటాయించడం జరిగిందని, ఈ బియ్యాన్ని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసామని, రేషన్ లబ్ధిదారులు డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 22 వరకు వారికి సమీపంలో గల చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) నుంచి పోర్టబులిటి ద్వారా బియ్యం పొందాలని అన్నారు. ఇట్టి విషయంలో లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మూడవ విడతలో కూడా భారీగానే పోలింగ్

● ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 14 మండలాలలో పంచాయతీ ఎన్నికలు
● ఖమ్మం జిల్లాలో 88 . 84 శాతం
● భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80.67శాతం



**ఖమ్మం , డిసెంబర్ 17 : ( సమయం న్యూస్ ) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 14 మండలాలలోబుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భారీగానే పోలింగ్ నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన పోలింగ్ శాతంఖమ్మం జిల్లా లోఏన్కూరు, కల్లూరు ,పెనుబల్లి, సత్తుపల్లి, సింగరేణి, తల్లాడ, వేంసూరు మండలాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆళ్లపల్లి ,గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవి పల్లి ,సుజాతనగర్ ,టేకులపల్లి, ఇల్లందు .... మొత్తం 14 మండలాలలో గల గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరిగాయి. ముందుగా ఖమ్మం జిల్లాలో ... ఏన్కూరుమండలంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 87.71 , కల్లూరు లో 88.42 , పెనుబల్లిలో 85.24 , సత్తుపల్లిలో 85.39 , సింగరేణిలో 86.07 , తల్లాడ లో 84.46 , వేంసూరు మండలంలో 90.49 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం ఏడు మండలాలకు సంబంధించి 86.65% పోలింగ్ అయింది. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఆళ్లపల్లి మండలంలో 66.88, గుండాలలో 85.93, జూలూరుపాడు ల 77.09, లక్ష్మీదేవి పల్లి లో 82.28, సుజాతనగర్ లో 85.75, టేకులపల్లి లో 84.16 , ఎల్లందు మండలంలో 77.93 శాతం పోలింగ్ నమోదయింది. ఈ జిల్లాలోని మొత్తం ఎన్నికలు జరిగినా ఏడు మండలాల లోపోలింగ్ శాతం 80.64. కాగా , ఇదే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి మొత్తం 156 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఒక పంచాయతీకఎన్నికల నోటిఫికేషన్ వెలువడ లేదు... కోర్టు కేసు కారణంగా. ఇదే సమయంలో 10 పంచాయతీలు ఏకగ్రీవము కావడంతో ప్రస్తుతం 145 పంచాయితీలకు ఎన్నికలు జరిపారు. అదేవిధంగా మొత్తం 1,330 వార్డులకు మూడవ విడతలో ఎన్నికలు జరగాల్సి ఉండగా కొన్ని పంచాయితీలలో నామినేషన్ తిరస్కరణ, మరికొన్ని పంచాయతీలలో నామినేషన్లు దాఖలు కాకపోవటం , 256 వార్డులు ఏకగ్రీవం కావడం మూలాన 1,0 71 వార్డులకు ఎన్నికలు తలపెట్టారు. ఇక ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక పంచాయతీ 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాకపోవడం , 22 గ్రామపంచాయతీలు , 361 వార్డులు ఏకగ్రీవం కావడం మూలాన 191 గ్రామపంచాయతీలలో 1, 7 42 వార్డులలో ఎన్నికలు నిర్వహించారు. తల్లాడ మండలం పినపాకలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పోలింగ్ సరళిపరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం అనిశెట్టి పల్లి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఇది ఇలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి మధ్యాహ్నం 1:00 వరకు ఉన్న పోలింగ్ శాతం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి 80.64 నుండి 80.67 శాతానికి పెరిగింది. ఆళ్లపల్లి మండలంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 66.88 శాతం గా నమోదైన పోలింగ్ , ప్రక్రియ పూర్తి అయ్యేసరికి 88.09 శాతానికి చేరుకుంది. గుండాల మండలంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 85.93 ఉన్న పోలింగ్ శాతం పోలింగ్ ముగిస్తే సరికి 86.25 శాతానికి చేరుకుంది. జూలూరుపాడు మండలంలో 77.09 నుండి పోలింగ్ పూర్తయ్యేసరికి 88.71 శాతానికి చేరుకుంది. లక్ష్మీదేవి పల్లిలో 82.28 శాతం నుండి 80.86 శాతం వరకు చేరుకుంది. సుజాతనగర్ మండలంలో 85.75 శాతం నుండి 89.32 , టేకులపల్లి లో 84.16 నుంచి 86.47 , ఇల్లందు మండలంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు నమోదైన పోలింగ్ శాతం 77.93 కాగా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యేసరికి 80.67 శాతానికి చేరుకుంది. మొత్తం జిల్లాలో 84.67 శాతం పోలింగ్ జరిగింది. ఇక ఖమ్మం జిల్లాకు సంబంధించి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లాలోని మొత్తం ఏడు మండలాలకు సంబంధించి 86.65 పోలింగ్ శాతం ఉండగా ప్రక్రియ పూర్తి అయ్యేసరికి 88.84 శాతానికి చేరుకుంది. ఖమ్మం జిల్లాలోని ఏనుకూరు మండలంలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 87.71 పోలింగ్ శాతం నమోదు కాగా పోలింగ్ ప్రక్రియ ముగిసే సరికి 89.50 శాతానికి చేరుకుంది. కల్లూరు మండలంలో కూడా 85. 42 శాతం నుండి 90 .72 శాతానికి చేరుకుంది. పెనుబల్లి మండలం లో 85.24 నుండి 80. 98 వరకు , సత్తుపల్లిలో 85. 39 నుంచి 87. 36 , సింగరేణి మండలంలో 86.07 నుండి 87. 29 , తల్లాడ మండలంలో 84. 46 ,నుండి 88. 14 వరకు వేంసూరు మండలంలో సైతం మధ్యాహ్నం ఒంటిగంట వరకు నమోదైన ఓటింగ్ శాతం 90.49 నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే సరికి 90.63 శాతానికి చేరుకుంది.

# ఉపాధిహామీచట్టాన్ని పథకంగా మార్చడం కూలీల పొట్టలు కొట్టడమే

● కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్



**ఖమ్మం, డిసెంబరు 17: ( సమయం న్యూస్ ) :**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి–జిఆర్ఎఎంజి) ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బీజేపీ సర్కార్ యోచిస్తుందని తక్షణమే ఆ బిల్లును రద్దుచేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి బుధవారం ఒక ప్రకటనలో మనోహర్ డిమాండ్ చేశారు. వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పని చేసే హక్కు ఉద్దేశ్యంతో ఎంఎన్ఆర్ఇజిఎ చట్టం సాధించబడిందన్నారు . బీజేపీ 12ఏండ్ల పాలన ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అనేక చట్టాలను రద్దు చేస్తూ ,బిల్లుల రూపంలో తెస్తూ , ఓవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచి పరుస్తూ ,మరోవైపు కార్మికుల వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటికి రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలన్నింటిని తొలగిస్తుందన్నారు. ఈ క్రమంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు మార్చడమే కాదని, చట్టాన్ని పథకంగా మారుస్తున్నారని చెప్పారు. గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిపించే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం బడ్జెట్ కేటాయించాలనే నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు.పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని 100రోజుల పని దినాల నుండి 125 రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని చెప్పారు. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు సరైన పద్ధతిలో పని కల్పించలేదన్నారు .కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్నీ నీరుగార్చారని చెప్పారు. బడ్జెట్ కేటాయింపులలో కోత విధించారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి సైద్ధాంతిక పునాది నుండి మహాత్మాగాంధీ పేరును తొలగిస్తూ చేసిన చర్య శోచనీయం అన్నారు. నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బీజేపీ విధానం ఉందన్నారు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 200 పని దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్టు చేయాలన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు ఈ విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని , గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పేర్కొన్నారు.

# "రైతే రాజు - వ్యవసాయమే జీవనాధారం"- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్



**నారాయణపేట, డిసెంబర్,17(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎక్లాస్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఆహారం, ఆధునిక పద్ధతులు (సేంద్రీయ, సహజ వ్యవసాయం) గురించి, రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. మట్టి ఆరోగ్యం కాపాడుకోవడం, పంటల దిగుబడి పెంచడంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో సహాయపడుతుంది.సరైన మార్కెటింగ్ లేకపోవడం, ధరల హెచ్చుతగ్గులు రైతులకు పెద్ద సమస్యలు. ప్రభుత్వ, ప్రైవేట్ సహకారంతో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి."భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. పాత పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయి. ప్రభుత్వ పథకాలైన ఫసల్ బీమా యోజన వంటివి రైతులకు అండగా నిలుస్తాయి, వాటి గురించి తెలుసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డ్ఏజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ.చంద్రశేఖర్ గౌడ్ ( ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచు), పీ.వెంకటేష్ (ఫీల్డ్ అసిస్టెంట్), ఆశప్ప, పారా లీగల్ వారు మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**భైంసా డిసెంబర్17( సమయం న్యూస్) :** జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులను చూశారు. పోలింగ్ బూత్ ల వారీగా తిరుగుతూ, జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరుసలో నిలబడ్డ ఓటర్లతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో, అన్ని వసతులు కల్పించారో లేదో వాకబు చేశారు. ఎన్నికల అధికారులు అన్ని ఫారములను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూరించాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పూర్తయ్యే వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను సమయానికి అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రాంతాన్ని పరిశీలించి, ఓట్ల లెక్కింపు కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారో లేదో చూశారు. ఓటింగ్ పూర్తి అవ్వగానే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికను పారదర్శకంగా చేపట్టాలని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. వైద్య శిబిరం, సహాయ కేంద్రాలను పరిశీలించారు. ఆ తర్వాత కుబీర్ మండలం మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని చూశారు. అధికారులకు పలు కీలుక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పోలింగ్ పూర్తయిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, కుబీర్ ప్రత్యేక అధికారి (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) శంకర్, తహసిల్దార్ లు ప్రవీణ్ కుమార్, శివరాజ్, ఎంపీడీవోలు నీరజ్ కుమార్, సాగర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చివరి విడత పోలింగ్ శాతం 83.53

●మొత్తం ఓట్లు 152648.పోలైన ఓట్లు 127502

**నారాయణ పేట,డిసెంబర్,17(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో తుది విడత ఎన్నికల పోలింగ్ 83.53 శాతం నమోదు అయింది. తుది విడత లో కృష్ణా, మాగనూరు,మక్తల్,నర్వ, ఊట్కూరు మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,52,648 ఓట్లు ఉండగా మొత్తం 1,27,502ఓట్లు పోల్ అయ్యాయి. మూడో విడత లో పోలింగ్ 83.53 శాతంగా నమోదు అయింది. అయితే మొదటి విడత పోలింగ్ 84.58 శాతం,రెండో విడత పోలింగ్ 84.33 శాతంగా నమోదు కాగా, మూడో విడత లో 83.53 శాతం పోలింగ్ నమోదయింది. రెండు విడతల కంటే ఒక శాతం పోలింగ్ తక్కువగా నమోదైంది. కాగా మూడో విడత పోలింగ్ లో మొత్తం ఐదు నాలుగు మండలాల్లో మొత్తం 1,52,648 ఓట్లకు గాను 1,27,502 ఓట్లు పోల్ అయ్యాయి. మొత్తం 78,027 మంది మహిళా ఓటర్లకు గాను బుధవారం జరిగిన పోలింగ్ లో 63,946 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 74,620 మంది పురుష ఓటర్లకు గాను 63,556 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఐదు మండలాలలో అత్యధికంగా మక్తల్ మండలంలో 86.95 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా కృష్ణా మండలంలో 80.33 శాతం పోలింగ్ నమోదు అయింది.

**మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..**

కృష్ణా మండలంలో మొత్తం ఓటర్లు 21,847 మంది ఓటర్లు ఉండగా, 17,550 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 80.33 శాతం పోలింగ్ నమోదు అయింది. మాగనూరు మండలంలో మొత్తం ఓటర్లు 19,145 మంది ఉండగా,16,269 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 84.98 శాతం పోలింగ్ నమోదు అయింది. మక్తల్ మండలంలో మొత్తం 43,701 మంది ఓటర్లు ఉండగా, 37,998 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 86.95 శాతం పోలింగ్ నమోదు అయింది. నర్వ మండలంలో మొత్తం 26,175 మంది ఓటర్లకుగాను 22,013 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.1 పోలింగ్ శాతం నమోదు అయింది. ఇక ఊట్కూరు మండలంలో మొత్తం 41,780 మంది ఉండగా 33,672 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 80.59 శాతం పోలింగ్ నమోదయింది.ఇక చివరిగా ఐదు మండలాలు కలిపి 83.53 పోలింగ్ శాతం నమోదు అయింది.

# నిజామాబాద్ లో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

● పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్, డిసెంబర్ 17( సమయం న్యూస్)** నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 23.35 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 54.69 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 165 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 19 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 146 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1620 వార్డు స్థానాలకు గాను 490 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1130 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1490 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మద్యా హ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలు చున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. మద్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి, అంకాపూర్, ముప్కాల్, బాల్కొండ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలిం చారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి అంకా పూర్ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.



# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట, డిసెంబర్,17(సమయం న్యూస్) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ మూడో విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ బుధవారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మూడో విడతలో జిల్లాలోని కృష్ణా,మాగనూరు,మక్తల్,నర్వ, ఊట్కూర్ మండలాల పరిధిలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ఈ క్రమం లో జిల్లా లో గుర్తించిన సమస్యాత్మక పోలిం గ్ కేంద్రాలపై ప్రత్యే క దృష్టి సారిం చాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించా లని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమా ర్, నోడల్ అధికారి సాయి బాబా, డీపీఆర్ ఆర్ వో రషీద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్బంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్17( సమయం న్యూస్) :** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు,సుజాతనగర్ మండలం సర్వారం,లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ, టేకులపల్లి,దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు,పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, డిసెంబర్ 17( సమయం న్యూస్) :** జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు.అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాం తియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు .ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

# తలమడుగు మండలం భరంపూర్‌లో 80 ఏళ్ల వృద్ధుడు తొలి సారి ఓటు హక్కు వినియోగం




**తలమడుగు డిసెంబర్17( సమయం న్యూస్) :** తలమడుగు మండలం భరంపూర్ జడ్పీ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో బోలపతి భూమన్న (వయసు 80) తన తొలి పంచాయతీ ఎన్నిక ఓటు హక్కును వినియోగించారు. ఈ ప్రత్యేక సందర్భానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భూమన్న మాట్లాడుతూ, ఈ హక్కును వినియోగించడం ద్వారా గౌరవం, సంతోషం పొందుతున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సందర్భంపై అభినందనలు తెలిపారు. 80 ఏళ్ల వృద్ధుడు తొలి సారి పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించడం గొప్ప ఘనత. ఇలాంటి సందర్భాలు ప్రజాస్వామ్యానికి గౌరవం కలిగిస్తాయి అని చెప్పారు.భరంపూర్ గ్రామంలో గత 69 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా పంచాయతీ సర్పంచ్‌గా సేవలందించిన నేపథ్యంలో, భూమన్న మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించడం మరింత ప్రత్యేకతనిస్తుంది. గ్రామస్తులు ఈ ఘట్టాన్ని సంతోషంగా స్వీకరించారు.

# సర్పంచిని సన్మానించిన ఏజిపి కిరణ్ సాగర్ రావు



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 17 :** గజ్వేల్ మండలం పిడిచెడు గ్రామ సర్పంచి న్యాయవాది పెద్దిరెడ్డి అశోక్ రెడ్డిని మంగళవారం గజ్వేల్ చెందిన న్యాయవాదులు ఘనంగా సన్మానం చేశారు. కోర్టు బయట కలిసి శాలు తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ కిరణ్ సాగర్ రావు, బాల ముకుందా రెడ్డి, కర్ణాకర్, హరిశంకర్, బాగయ్య, నరసింహ చారి బిఆర్ఎస్ నాయకులు మద్ది నరేందర్ తదితరులున్నారు.

# వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన నాయిని సందీప్.



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 17 :** అనారోగ్యంతో విగతజీవిగా పడి ఉన్న వా నరానికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని సం దీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డులో ఒక వానరం విగతజీవిగా పడి ఉందని కాలనీ వాసులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా చలనం లేకుండా ఉన్న వానరాన్ని తీసుకొని వెళ్లి కల్పక వనం అర్బన్ పార్క్ లో అంత్యక్రియలు ( పూడ్చివేయడం ) నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ చారి, స్వామి యాదవ్ లు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలి..

- మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే...
- రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన నిధులను ఎవరూ ఆపలేరు..
- తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు,మున్సిపల్, (మం)డిసెంబర్,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ పరిధిలోని తాండూరు,పెద్దేముల్, యాలాల,బషీరాబాద్ మండలాల పరిధిలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులతో బుధవారం తాండూరులోని ఆయన నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన పలు విషయాలపై చర్చించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కోహీర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి(రాజు)తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దూడలపై గుర్తుతెలియని జంతువు దాడి

చిరుత దాడి అనుమానం



**రాయపోల్,డిసెంబర్ 17 :** రాయపోల్ మండలంలోని రామారం, టెంకం పేట గ్రామాల్లో గుర్తు తెలియని జంతువు దాడికి రెండు దూడలు బల య్యాం ఖ. ఈ సంఘ టనతో గ్రామాల్లో భయాం దోళనలు నెలకొన్నాయి.రామారం గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు, టెంకంపేట గ్రామానికి చెందిన కోరే మల్లయ్య లు మంగళవారం రాత్రి రోజు వారి మాదిరిగానే తమ పొలాల వద్ద దూడలను కట్టివేసి ఇళ్లకు వెళ్లారు. బుధవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లి చూడగా దూడలు మృతి చెంది ఉండటాన్ని గమనించారు.దూడల శరీరాలపై గాయాలు ఉండటంతో,చిరుతపులా అని అనుమానం తో చుట్టుపక్కల పాద ముద్రలు కనిపించక పోవడంతో చిరుతపులి దాడా,మరే ఇతర జంతువు దాడి చేసి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి సంఘటనపై విచారణ చేపట్టి, గ్రామాల్లో గస్తీ పెంచాలని, ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వాహనంలో ఆసుపత్రి కి తరలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

- మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్



**నిజాం సాగర్ డిసెంబర్17( సమయం న్యూస్).:** నిజాం సాగర్ – మాగి మధ్యలో జరిగిన ఆటో, బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మానవత్వంతో స్పందించి వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు వివిధ మండలాల్లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద కోడ్‌పగల్‌లో ఓటు వేసి తిరిగి వస్తున్న సమయంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది.ప్రమాదాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో ఉప రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, డిసెంబర్ 17 ( సమ యం న్యూస్):** భారత ఉప రాష్ట్రపతి సి. పీ. రాధ కృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 , 21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెం బర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరు కొని అక్కడనుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీష న్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడనుం డి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడినుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. కాగా, ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# చివరి దశ పోలింగ్ ప్రశాంతం.

- జిల్లాలో మూడు దశల్లో సజావుగా పంచాయతీ ఎన్నికలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన
- 3వ విడతలో 86.42 శాతం పోలింగ్



**కరీంనగర్ డిసెంబర్17( సమయం న్యూస్) :** జిల్లాలో మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, మొదటి, రెండవ విడత ఎన్నికల మాదిరిగానే చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సజావుగా పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా జిల్లాలోని వి. సైదాపూర్ మండలం దుద్దెనపల్లి ఎలబోతారం, హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివేదికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

### 3వ విడతలో 86.42% పోలింగ్

మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తంగా 86.42% ఓట్లు పోలయ్యాయి. మండలాల వారీగా పరిశీలిస్తే ఇల్లందకుంట లో 87.05%, హుజరాబాద్ లో 85.04, జమ్మికుంట లో 85.72 వీణవంక 85.87 సైదాపూర్ 87.85 శాతంగా నమోదయింది.

### కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జమ్మికుంట మండలం మాచినపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. వీణవంక మండలం రెడ్డిపల్లి, చల్లూరు, మామిడాలపల్లి లోను కౌంటింగ్ విధానాన్ని పర్యవేక్షించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు లేదా ఏజెంట్ల సమక్షంలో నిష్పక్షపాతంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడించే వరకు ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకూ అవకాశం ఇవ్వరాదని కలెక్టర్ ఆదేశించారు.

## రామాయంపేట పట్టణంలోని పలు హోటళ్లు రెస్టారెంట్‌లో విస్తృత తనిఖీలు.

మెదక్ జిల్లా ఆహార భద్రత అధికారి స్వదీప్ కుమార్



**మెదక్ డిసెంబర్17( సమయం న్యూస్).:** హోట ళ్లు, రెస్టారెంట్ల పై,చర్యలు తీసుకుని, ఆహార భద్రత ప్రమాణాలను మెరుగుపరచడమే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఆహార భద్రత నియంత్రణ అధికారి స్వదీప్ కుమార్ తెలిపారు.బుధవారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు – దుకాణంలో బూజు బట్టిన ఉన్న పాపడ్‌లు కనిపించాయి, స్టోర్ రూమ్ లో దొరికిన గడువు ముగిసిన షెజ్వాన్ సాస్ బాటిళ్లను రెస్టారెంట్‌లోని చైనీస్ వంటగదిలో ఉపయోగిస్తున్నారు. ఈ వస్తువులను ధ్వంసం చేశారు. ఇతర ఉల్లంఘనలను గుర్తించి నోటీసు జారీ చేశారు, జరిమానా విధించడానికి కేసు నవెాదు చేయడానికి పంచనామా చేశారు.ఈ సందర్భంగా ఆహార భద్రత తనిఖీ అధికారి స్వదీప్.కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హోటల్ లో రెస్టారెంట్లు యాజమాన్యాలపై ఫుడ్‌సేఫ్టీ ఉక్కుపాదం మోపుతున్నదని అన్నారు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్ మార్కెట్లు, ఐస్క్రీం పార్లర్లు ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు వ్యాపారులకు, మీ ఆహార వ్యాపారం కోసం తప్పనిసరి అయిన ఫీూాూ× లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ను ఇప్పుడు సులభంగా పొందాలన్నారు.జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) శాఖ ఆధ్వర్యంలో...ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫీూాూ× లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు ఆహార వ్యాపారులు హాజరై, తక్కువ సమయంలో నమోదు చేసుకోవాలని స్వదీప్ కుమార్ తెలిపారు.

కొత్త రిజిస్ట్రేషన్ /లైసెన్స్‌రీన్యూవల్, మోడిఫికేషన్

మీ రిజిస్ట్రేషన్ మరియు లైసెన్స్ నమోదుకు మీరు తీసుకురావాల్సిన డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు,ఫోటో

చీూ పాన్ కార్డు,కరెంట్ బిల్లు×ూ ట్రేడ్ లైసెన్స్ లైసెన్స్/రిజిస్ట్రేషన్కి మీరు చెల్లించవలసిన ఫీజు 100/– నుండి 5000/– వరకు ఉంటుంది (మీ టర్నోవర్ ఆధారంగా) అందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు.ఈ తనిఖీలలో ఫుడ్ శాంపిల్స్ అసిస్టెంట్ నజీర్, సిబ్బంది, అరవింద్ పాల్గొన్నారు.

## ఏ బి సి నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- కుక్కల శస్త్ర చికిత్స కేంద్ర సందర్శన...
- హన్మకొండ పరిధి లో నిర్మించిన సి సి రోడ్ల పరిశీలన...



**వరంగల్ డిసెంబర్17( సమయం న్యూస్).:** అనిమల్ బర్త్ కంట్రోల్ ( ఏ బి సి) కేంద్రం లో నూతన యూనిట్ (షెడ్) ప్రారం భోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హసన్ పర్తి సమీపం లో బల్దియా నిర్వహిస్తున్న ఏ బి సి కేంద్రం తో పాటు హన్మకొండ పరిధి లో ఇటీవల నిర్మించిన సి సి రోడ్ లకు బిల్లు చెల్లింపుల కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా ఏ బి సి లో నూతనం గా 50 కెన్నెల్స్ సామర్థ్య తో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ కుక్కలకు ఎక్కువ మొత్తం లో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి వీలుగా కొత్త షెడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వెంటనే అట్టి షెడ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని,డాగ్స్ షెడ్ ను పరిశుభ్రంగా ఉంచడం తో పాటు వాటికి వినియోగించే వాక్సిన్ లను హైజినిక్ వాతావరణంలో నిల్వ చేయాలన్నారు. అనంతరం హన్మకొండ పరిధి లోని 56 వ డివిజన్ పరిమళ కాలనీ,60 వ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్ – 2, తో పాటు 61 వ డివిజన్ ప్రశాంత్ నగర్ డాక్టర్ కాలనీ, 49 వ డివిజన్ జూలై వాడ ప్రాంతాల్లో నిర్మితమైన సి సి రోడ్ లను కొలతలు వేసి పరిశీలించి నిర్మాణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్, డి ఈ లు సారంగం, రవి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక లు రూపొందించాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మేయర్ కమిషనర్.
- త్వరలో అధికారులతో 2 వర్క్ షాప్ ల ఏర్పాటు కు చర్యలు.

**వరంగల్ డిసెంబర్17( సమయం న్యూస్). :** నగరం లో భవిష్యత్తు అవసరాల కు అనుగుణంగా ప్రణాళిక లు రూపొందించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో భాగం గా నగరం లో 0– 5 సం. మధ్య వయస్సు గల పిల్లల మానసిక వికాసం పక్వత కోసం అందుకు అనువైన కార్యక్రమాలకు డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు రూపకల్పన చేయాలని అన్నారు. ఈ సందర్భం గా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దేశం లోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వీడియోలను మేయర్ కమిషనర్ లు పరిశీలించారు ఈ సందర్భం గా నగరం లో చేపట్టడానికి సాధ్య సాధ్యాలపై చర్చించారు. అనంతరం మేయర్ ఏర్పాటు ను వివరిస్తూ అధికారులను ప్రధాన భాగస్వామ్యం చేస్తూ రెండు వర్క్ షాప్ లు నిర్వహించి అవగాహన కలిగించి అందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈ రవి కుమార్ డి ఈ కార్తీక్ రెడ్డి డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు సోహినీ గుప్తా ఎలెన్ వి ఎల్ ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికలు ప్రశాంతం.

### జిల్లా కలెక్టర్ కే హైమావతి



**సిద్దిపేట డిసెంబర్17( సమయం న్యూస్).** :జిల్లా లో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ రోజున

కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తంగళ్ల పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొహెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

కొండపాక మండలం లోని మర్పడగ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సిర్సనగండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుద్దేడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లలో గల పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 150 గ్రామాలలో 1182 వార్డులకు పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని చిన్న గ్రామాల్లో సాయంత్రం 6 గంటల వరకు పెద్ద గ్రామాలలో రాత్రి వరకు కౌంటింగ్ ప్రక్రియ లో ఫలితాలు వస్తాయని తెలిపారు. ఎలక్షన్ మోడల్ కోడ్ ఉల్లంఘన కింద ఇప్పటివరకు 350కి పైగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికల గూర్చి ప్రజల్లో అవగాహన తీసుకురావడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన అధికారులకు, ప్రజలకు ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ స్టేషన్ బయట 100 మీటర్ల లోపు ఏ ఒక్క వాహనం, మంది గుంపులు గుంపులుగా ఉండకుండా, పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు నమోదు చెయ్యాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి లంచ్, టి స్నాక్స్ అన్ని సదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ లో బి ఎల్ ఓ ల కౌంటర్ 100 మీటర్ల బయట ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్నం 1 వరకు ఓటింగ్ కొనసాగాలని 1 తర్వాత కూడా ఓటర్లు లైన్ లో ఉన్నవారికే ఓటు వేయడానికి అనుమతించాలని తెలిపారు. పోలింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలతో పెద్దగా ఉన్న కౌంటింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు చేసుకుని 2 గంటలకు ఓటింగ్ కౌంటింగ్ ప్రక్రియ మొదలవ్వాలని అర్ఓ లకు తెలిపారు. పోలింగ్ సెంటర్ లోకి ఏ ఒక్కరికి ఫోన్ అనుమతి లేదని అందరిని చెక్ చేశాకే పోలింగ్ స్టేషన్ కి అనుమతించాలని సిబ్బంది మరియు పోలీస్ అధికారులులను ఆదేశించారు

## "రైతే రాజు - వ్యవసాయమే జీవనాధారం"- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్



**నారాయణ పేట డిసెంబర్17( సమయం న్యూస్).:** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎక్లాస్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ.కే.లక్ష్మీపతి గౌడ్ గారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ

వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఆహారం, ఆధునిక పద్ధతులు (సేంద్రీయ, సహజ వ్యవసాయం) గురించి, రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. మట్టి ఆరోగ్యం కాపాడుకోవడం, పంటల దిగుబడి పెంచడంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో సహాయపడుతుంది. సరైన మార్కెటింగ్ లేకపోవడం, ధరల హెచ్చుతగ్గులు రైతులకు పెద్ద సమస్యలు. ప్రభుత్వ, ప్రైవేట్ సహకారంతో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి."భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. పాత పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయి. ప్రభుత్వ పథకాలైన ఫసల్ బీమా యోజన వంటివి రైతులకు అండగా నిలుస్తాయి, వాటి గురించి తెలుసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు ఎాధ్యమవుతాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయసులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. శ్రీ. చంద్రశేఖర్ గౌడ్ ( ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచు), పీ. వెంకటేష్ (ఫీల్డ్ అసిస్టెంట్), ఆశప్ప, పారా లీగల్ వారు మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ డిసెంబర్17( సమయం న్యూస్) :** జిల్లాలో ప్రసవ మరణాల నిర్మూలనకు అమలు పరుస్తున్న అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలో అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాలు నిర్మూలించేందుకు ఎక్కడా లేనివిధంగా అమలుపరిచిన అమ్మ రక్షిత కార్యక్రమం ప్రారంభించి ఇటీవలి సమస్యల కాలం పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు ద్వారా ప్రసవ మరణాలు జిల్లాలో గణనీయంగా తగ్గిపోయాయని పేర్కొన్నారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు చేసి, ప్రసవ మరణాలు తగ్గింపులో కృషి చేసినందుకు గాను, ఇటీవలి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రసవ మరణాల నిర్మూలనలో కావాల్సిన తోడ్పాటు నిరంతరం అందిస్తామని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అమ్మ రక్షిత కార్యక్రమంలో గ్రామస్థాయిలో అంగన్వాడీ ఆశ కార్యకర్త మొదలుకొని, జిల్లాస్థాయి ప్రసూతి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణ, చొరవ వల్ల జిల్లాలో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గినట్లు వివరించారు. వీరందరిని కలెక్టర్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గర్భిణుల ఆరోగ్య సలహాలు, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టెలిఫోన్ కాల్ సహాయ సదుపాయం నిరంతరం కొనసాగాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాల తగ్గింపుకు అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపరిచి, ప్రసవ మరణాలను కట్టడి చేసినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అమలులో కలెక్టర్ ప్రోత్సాహం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, వైద్యశాఖ అధికారులు గోపాల్ సింగ్, సౌమ్య, సరోజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తులు సర్వే సమర్ధవంతంగా చేయాలి.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చల్లా మధుసూదన్



**భూపాల పల్లి డిసెంబర్17( సమయం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ జయశంకర్ భూపాలపల్లి గారి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి అనే అంశంతో జిల్లాలో ఇంటింటి సర్వే తో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ గారు జిల్లాలో వైద్యాధికారులతో లెప్రసీ సర్వేపై సమీక్షించారు .ఈనెల 18 నుంచి 31 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్టి వ్యాధి చర్మానికి నరాలకు సోకుతుందన్నారు .ఎం డి టి( బహుళ ఔషధ చికిత్స) ద్వారా వ్యాధి ఆరు నెలల నుండి 12 నెలలకు పూర్తిగా నయమవుతుందని వివరించారు, చర్మంపై రాగి రంగు మచ్చలు ఉండి ఉండదని చికిత్స కోసం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ను సంప్రదించాలని కోరారు ఆశా కార్యకర్తలు , ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి గారు మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవేందర్ గారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు మరియు్ౖరామీ మల్లయ్య గారు ఱూమీ ఏరియా నాయక్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# పదేళ్లలో అంతరించిపోనున్న బెరైటిస్ నిక్షేపాలు

- దేశానికి అలార్మింగ్ బెల్ ..
- దేశానికి డిఫెన్స్ సెక్యూరిటీ ముఖ్యమో?
- ఎనర్జీ సెక్యూరిటీ కూడా ముఖ్యం..
- బెరైటిస్ మైనింగ్ తగ్గాలి..
- ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయం చూపాలి
- భారత్ బెరైటిస్ ఎగుమతులు ఆపేయాలని
- సెంటర్ ఫర్ డొమెస్టిక్ ఎకానమీ పాలసీ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో సదస్సు
- దేశంలోని బెరైటిస్ నిక్షేపాలపై నివేదిక విడుదల
- సదస్సులో మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్, పాలసీ రీసెర్చ్ చైర్మెన్ డాక్టర్ జగదీప్ భట్టాచార్య





రానున్న పదేళ్లలో బెరైటిస్ నిక్షేపాలు అంతరించిపోతాయని నివేదికలు చెబుతున్నాయని మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. బుధవారం సెంటర్ ఫర్ డొమెస్టిక్ ఎకానమీ పాలసీ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా దేశంలోని బెరైటిస్ నిక్షేపాలపై నివేదిక విడుదల చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. బెరైటిస్ నిక్షేపాలు అంతరించిపోతే ప్రమాదమేనన్నారు. ప్రధానంగా ఇది దేశానికి అలార్మింగ్ బెల్ లాంటిదని చెప్పారు. అంయితే, దేశానికి డిఫెన్స్ సెక్యూరిటీ ఎంత ముఖ్యమో? ఎనర్జీ సెక్యూరిటీ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. కృష్ణ- గోదావరి బేసిన్ లో కోట్లు కోట్ల ఆయిల్ ఉండొచ్చు.. కానీ బెరైటిస్ నిక్షేపాలు లేకపోతే ఏం చేయలేమన్నారు. ఇదొక ఆంధ్రప్రదేశ్ సమస్య మాత్రమే కాదని, వెంత్తంగా భారతదేశ సమస్యగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**బెరైటిస్ మైనింగ్ తగ్గాలి..** బెరైటిస్ మైనింగ్ తగ్గాలన్నారు. దీనికి రెండు సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఏపీ ఎండీసీ రెవెన్యూ తగ్గుతుందన్నారు. రెవెన్యూ పై లోన్స్ తీసుకోవడం జరిగిందన్నారు. అయితే, కడప, మంగం పేటలో చాలా పేద ప్రజలు దీనిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఇందుకు కూడా పరిష్కారాలు ఉన్నాయన్నారు. బాండ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దీనిపై ఆధారపడ్డ ప్రజలకు కూడా ఉద్యోగాల కల్పన ఏర్పాటు చేయవచ్చని సూచించారు. ఈ సమస్యపై నువ్వా నేనా అన్నట్టుగా ఉందన్నారు. వాస్తవానికి పెట్రోలియం సెంట్రల్ గవర్నమెంట్ సబ్జెక్ట్ కిందికి వస్తుందని, ఈ క్రైసెస్ లో కూడా ఒక అవకాశం ఉందన్నారు. ఎలాగైతే భారత్ విశ్వ గురువు అవుతుంది అని చెప్పుకుంటున్నామో? ఏపీ దేశానికి గురువు అవ్వడానికి ఛాన్స్ ఉందన్నారు. ప్రత్యామ్నాయ అవకాశమంటే కడప స్టీల్ ప్లాంట్ యే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో వుందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సెటిల్ చేస్తే.. మన వాళ్లకు మేలు జరుగడమే కాకుండా కడపలో స్టీల్ ప్లాంట్ వస్తుందని తెలిపారు.

**బెరైటిస్ నిక్షేపాలు ఆయిల్ వెలికితీతకు ముఖ్యం..** బెరైటిస్ నిక్షేపాలు ఆయిల్ వెలికితీతకు చాలా ముఖ్యమైనవని సెంటర్ ఫర్ డొమెస్టిక్ ఎకానమీ పాలసీ రీసెర్చ్ చైర్మెన్ డాక్టర్ జగదీప్ భట్టాచార్య అన్నారు. దేశంలో దాదాపు 22 బిలియన్ బ్యారెల్ ఆయిల్ డిస్కవరీ అయిందని,ఎంత ఆయిల్ ఉన్న వాటిని వెలికి తీయాలంటే కచ్చితంగా బెరైటిస్ అవసరం అని పేర్కొన్నారు. మనవద్ద ఉన్న బెరైటిస్ ను ఎగుమతి చేయడం దురదృష్టకరమన్నారు. ఎగుమతుల వల్ల బెరైటిస్ నిక్షేపాలు అంతరించిపోతున్నాయన్నారు. ప్రపంచంలో చైనా అత్యధికంగా బెరైటిస్ ఎగుమతులు చేసేది, కానీ పరిస్థితులను అంచనా వేసిన చైనా ఎగుమతులు తగ్గించిందని తెలిపారు. అమెరికా వద్ద బెరైటిస్ ఉన్నప్పటికీ, భారత్ తో సహా మరికొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుందన్నారు. భారత్ బెరైటిస్ ఎగుమతులు ఆపేయాలని, దీనివల్ల ఈ సెక్టార్ పై ఆధారపడ్డ ప్రజలకు ఇబ్బంది తప్పవన్నారు. కానీ బాధితులకు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఉపాధి కల్పించాలని సూచించారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 3వ విడత ఎన్నికల ప్రక్రియ

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల డిసెంబర్ 17(సమయం న్యూస్).:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్



**హైదరాబాద్, డిసెంబర్ 17,( సమయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు మరియు భవనాల శాఖ (ѹ, =&దీ) స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్ర స్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583 .00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని,అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు."పనుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్ తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ప్లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను (ఖీశీతీవర్ ఎశ్రీఝతీఝఅఎవం) త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# పంచాయితీ పోలింగ్ సరళిని ఎన్నికల కమీషనర్ తో కలసి పరిశీలించిన సి.ఎస్., డీజీపీ




**హైదరాబాద్, డిసెంబర్ 17( సమయం న్యూస్):** రాష్ట్రం లో జరుగు తున్న గ్రామపచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం మూడవ విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్‌ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినితో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ టెక్నాలజీని మరింత విరివిగా ఉపయోగించి ఎన్నికలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో టెక్నాలజీ వాడటం వల్ల గ్రామాలలో శాంతిభద్రత సమస్య తగ్గుతుందని, దీని వలన ప్రజలలో ఎన్నికలపై నమ్మకం కలిగి పోలింగ్ శాతం పెరిగే అవకాశముంటుందని ఆయన పేర్కొన్నారు. మొదటి, రెండు దశలలో జరిగిన పోలింగ్‌తో పోలిస్తే మూడవ దశలో పోలింగ్ శాతం పెరిగే అవకాముందని ఆయన తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లను, అధికారులను, పోలింగ్‌సిబ్బందిని సిఎస్ అభినందించారు. కాగా గ్రామ పంచాయతీరాజ్ ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృత బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీజన, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మందా మకరందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పూర్తి అయిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- పటిష్టమైన బందోబస్తు మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

**కొత్తగూడెం డిసెంబర్17( సమయం న్యూస్).:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు
- ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల ఎంపీపీ ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన
- జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఓదెల, డిసెంబర్ 17( సమయం న్యూస్).:** జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్‌ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు, 636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 % మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 22.50%, 11 గంటలకు 57.21%, 1 గంట వరకు 82.34% పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66% పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39%, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం, ఎలిగేడు మండలంలో 83.73%, ఓదెల మండలంలో 84.70% పోలింగ్ నమోదైందని, మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా ఓదెల మండలం కొలనూరు జడ్పీహెచ్‌ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీపీ గజ్జి కృష్ణ, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దస్త్రాలు పరిష్కారం లో కృష్ణ జిల్లా అగ్రస్థానం

జిల్లా కలెక్టర్ ను అభినందించిన సి ఎం.



**మచిలీపట్నం డిసెంబర్17( సమయం న్యూస్).:** కొన్ని గంటల్లో ఈ--కార్యాలయ దస్త్రాలను పరిష్కరించడంలో నలుగురు జిల్లా కలెక్టర్లు నిలవగా అందులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని 5 వ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, మంత్రివర్గ సహచరులు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, అధిపతులతో కలసి మొదటిరోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గత 3 నెలలుగా జిల్లాల వారీగా ఈ--కార్యాలయ దస్త్రాల పరిష్కారం పై సమీక్షిస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్ తో పాటు నలుగురు జిల్లా కలెక్టర్లు ఒకరోజు కంటే తక్కువగా కొన్ని గంటల్లోనే ఈ- కార్యాలయ దస్త్రాలను పరిష్కరించారన్నారు. అందులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రథమ స్థానంలో నిలిచారని అభినందించారు.క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో సిబ్బంది ముఖ్యంగా వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఉదయమే గ్రౌండ్ ట్రూతింగ్ కోసం వెళ్తుంటారని వారికి విధుల హాజరు నుండి మినహాయింపు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. అంతకు మునుపు క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుపై సమీక్షిస్తూ 74 శాతం మంది విధులకు హాజరవుతున్నట్లు, 26% మంది హాజరు వేయడం లేదని, కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్న ప్రజాభిప్రాయం ఉందని రాష్ట్ర ఐ టి ఈ అండ్ సి ఆర్టీజియస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ చెప్పడంతో జిల్లా కలెక్టర్ పై విధంగా స్పందించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ కార్యాలయానికి రాని వారి పట్ల కలెక్టర్లు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, క్షేత్ర పర్యటనకు వెళ్లిన వారికి మినహాయింపు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని కార్యదర్శికి సూచించారు. భూగర్భ జలాలపై జిల్లాల వారీగా విశ్లేషిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణాజిల్లాలో ఈ ఏడాది జూన్ 1 వ తేదీ నాటికీ 9.45 మీటర్ల లోతులో నీరు ఉంటే ప్రస్తుతం నవంబర్ 25 నాటికి 7.69 మీటర్ల లోతుకు వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ శాఖతో ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చే వర్షాల తర్వాత పెంపుదల చేయాలని సూచించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ వివరణ కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జిల్లాల్లో బాపులపాడు, గన్నవరం వంటి నాలుగు మండలాలు అప్లాయిండ్ లో ఉన్నాయని, అక్కడ 3 నెలల్లో భూగర్భ జలాలు పెంపుదలకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కాన్ఫరెన్స్ లో నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నుండి సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజ, బీసీ సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర కుమార్, జడ్పీటీసీఈఓ ఆనంద్ కుమార్, డిసిఓ చంద్రశేఖర్ రెడ్డి, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిపిడిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కృష్ణా జిల్లా మచిలీపట్నం వారిచే జారీ చేయబడినది.

# ఐపీఎల్ దెబ్బకు పీఎస్ఎల్ ఖాళీ

ఐపీఎల్ 2026 వేలం కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్ (PSL)కు భారీ నష్టం వాటిల్లింది. పీఎస్ఎల్ జట్లలో కీలక సభ్యులుగా ఉన్న 11 మంది అంతర్జాతీయ ఆటగాళ్లను ఐపీఎల్ ఫ్రాంఛైజీలు దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. వీరి కోసం ఐపీఎల్ యాజమాన్యాలు మొత్తం రూ.27.3 కోట్లు వెచ్చించాయి. ఈ 11 మందిలో 10 మందిని వేలంలో కొనుగోలు చేయగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ రూ.3 కోట్లకు ముందే రిటైన్ చేసుకుంది. ఐపీఎల్, పీఎస్ఎల్ తదుపరి సీజన్లు ఒకే సమయంలో ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో, ఈ ఆటగాళ్లందరూ పీఎస్ఎల్‌ను వదులుకుని ఐపీఎల్‌లోనే ఆడే అవకాశం ఉంది. పీఎస్ఎల్ నుంచి ఐపీఎల్‌కు మారిన ఆటగాళ్లలో ఫిన్ అలెన్, జేసన్ హోల్డర్, టిమ్ సైఫర్ట్, మాథ్యూ షార్ట్, అకీల్ హోసేన్, కైల్ జేమీసన్, ల్యూక్ వుడ్, ఆడమ్ మిల్నే, జోర్డాన్ కాక్స్, బెన్ ద్వార్షుయిస్ వంటి ప్రముఖులు ఉన్నారు. వీరి చేరికతో ఐపీఎల్ జట్లు మరింత బలోపేతం కాగా, పీఎస్ఎల్ మాత్రం తన స్టార్ ఆటగాళ్లను కోల్పోయి కళ తప్పేలా కనిపిస్తోంది. ఆటగాళ్లు ఆర్థికంగా, క్రీడా పరంగా ఎంతో లాభదాయకమైన ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పీఎస్ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వేలంలో ఏ ప్లేయర్‌ను ఏ టీమ్ కొనుగోలు చేసిందనే వివరాలను పరిశీలిస్తే.. క్వెట్టా గ్లాడియేటర్స్‌కు ఆడిన ఫిన్ అలెన్‌ను కేకేఆర్ రూ.2 కోట్లకు, అకీల్ హోసేన్‌ను సీఎస్‌కే రూ.2 కోట్లకు, కైల్ జేమీసన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేశాయి. ఇస్లామాబాద్ యునైటెడ్ నుంచి జేసన్ హోల్డర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.7 కోట్లకు, మాథ్యూ షార్ట్‌ను సీఎస్‌కే రూ.1.5 కోట్లకు, జోర్డాన్ కాక్స్‌ను ఆర్‌సీబీ రూ.75 లక్షలకు, బెన్ ద్వార్షుయిస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.4.40 కోట్లకు దక్కించుకున్నాయి. కరాచీ కింగ్స్ నుంచి టిమ్ సైఫర్ట్‌ను కేకేఆర్ రూ.1.50 కోట్లకు, ఆడమ్ మిల్నేను రాజస్థాన్ రాయల్స్ రూ.2.40 కోట్లకు తీసుకున్నాయి. అలాగే పెషావర్ జల్మీకి ఆడిన ల్యూక్ వుడ్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు సొంతం చేసుకుంది. పీఎస్ఎల్, ఐపీఎల్ మధ్య తలెత్తిన ఈ చిక్కుముడికి ప్రధాన కారణం రెండు లీగ్‌ల షెడ్యూల్‌లు ఒకేసారి రావడం. నివేదికల ప్రకారం రెండు లీగ్‌లు మార్చి 26 నుండే ప్రారంభం కానున్నాయి. ఒకే సమయంలో రెండు లీగ్‌లు జరిగినప్పుడు, ఆటగాళ్లు సహజంగానే అత్యధిక ఆదాయం, క్రేజ్ ఉన్న ఐపీఎల్‌నే ఎంచుకుంటారు. ఈ 11 మంది ఆటగాళ్లు కూడా అదే బాటలో పయనిస్తూ పీఎస్ఎల్ తదుపరి సీజన్‌కు దూరం కానున్నారు. ఇది పీఎస్ఎల్ ఫ్రాంఛైజీలకు ఆటగాళ్ల ఎంపిక విషయంలో పెద్ద సవాలుగా మారనుంది.



### గుజరాత్ టైటాన్స్ పూర్తి జట్టు ఇదే

జేసన్ హోల్డర్ (రూ.7 కోట్లు), అశోక్ శర్మ (రూ.90 లక్షలు),టామ్ బాంటన్ (రూ.2 కోట్లు), పృథ్వీరాజ్ యర్రా (రూ.30 లక్షలు), ల్యూక్ వుడ్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అనుజ్ రావత్, గ్లెన్ ఫిలిప్స్, గుర్నూర్ సింగ్ బ్రార్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జోస్ బట్లర్, కగిసో రబాడ, కుమార్ కుశాగ్రా, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ అర్షద్ ఖాన్, నిశాంత్ సింధు, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రాహుల్ తెవాతియా, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, షారుక్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్.

### పంజాబ్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే

కూపర్ కునెలి (రూ.3 కోట్లు), బెన్ ద్వార్షుయిస్ (రూ.4.4 కోట్లు),ప్రవీణ్ దూబె (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అర్ష్‌దీప్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్నూర్ పన్ను, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, మార్కో యాన్సెన్, మార్కస్ స్టొయినిస్, మిచ్ ఓవెన్, ముషీర్ ఖాన్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, పైలా అవినాష్, శశాంక్ సింగ్, శ్రేయస్ అయ్యర్, సుర్యాంశ్ షెడ్గే, విష్ణు వినోద్, వైశాక్ విజయ్‌కుమార్, జేవియర్ బార్ట్‌లెట్, యశ్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్.

### సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు ఇదే

లియామ్ లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), సలీల్ అరోరా (రూ.1.5 కోట్లు), శివంగ్ కుమార్ (రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్ (రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలే (రూ.30 లక్షలు), అమిత్ కుమార్ (రూ.30 లక్షలు), ప్రఫులే హింగే (రూ.30 లక్షలు), క్రెయిన్స్ (రూ.30 లక్షలు), శివమ్ మావి (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, ఎషాన్ మలింగ, హర్ష్ దూబె, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయ్‌దేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరన్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జిషన్ అన్సారీ.

### రాజస్థాన్ రాయల్స్ పూర్తి జట్టు ఇదే

రవి బిష్ణోయ్ (రూ.7.4 కోట్లు), ఆడమ్ మిల్నే (రూ.2.4 కోట్లు), సుశాంత్ మిశ్రా (రూ.90 లక్షలు), విఘ్నేష్ పుతుర్ (రూ.30 లక్షలు), యశ్ రాజ్ పుంజా (రూ.30 లక్షలు), రవి సింగ్ (రూ. 95 లక్షలు), అమన్ రావు (రూ.30 లక్షలు), బ్రిజేష్ శర్మ (రూ.30 లక్షలు), కుల్‌దీప్ సేన్ (రూ.75 లక్షలు). రిటెన్షన్‌లు: ధ్రువ్ జురెల్, డొనావన్ ఫెరీరా (ట్రేడ్), జోఫ్రా ఆర్చర్, క్వేనా మఫాకా, లువాన్ డ్రే ప్రిటోరియస్, నాంద్రీ బర్గర్, రవీంద్ర జడేజా (ట్రేడ్), రియాన్ పరాగ్, సామ్ కరన్ (ట్రేడ్), సందీప్ శర్మ, షిమ్రోన్ హెట్‌మయర్, శుభమ్ దూబె, తుషార్ దేశ్‌పాండే, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, యుధ్వీర్ చరక్.

### రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

వెంకటేశ్ అయ్యర్ (రూ.7 కోట్లు), జాకబ్ డఫీ (రూ.2 కోట్లు),సాత్విక్ దేస్వాల్ (రూ.30 లక్షలు), మంగేశ్ యాదవ్ (రూ.5.2 కోట్లు), జోర్డాన్ కాక్స్ (రూ.75 లక్షలు), విక్కీ ఓస్త్వాల్ (రూ.30 లక్షలు), విహాన్ మల్హోత్రా (రూ.30 లక్షలు), కాన్షిక్ చౌహాన్ (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అభినందన్ సింగ్, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జాకబ్ బెతెల్, జితేశ్‌శర్మ, జోష్ హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, నువాన్ తుషార, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, రసిఖ్ దార్ సలామ్ , రొమారియో షెఫర్డ్, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, విరాట్ కోహ్లీ, యశ్ దయాళ్.

### ముంబయి ఇండియన్స్ పూర్తి జట్టు ఇదే

క్వింటన్ డికాక్ (రూ.కోటి), డానిష్ మలేవార్ (రూ.30 లక్షలు), మహ్మద్ ఇజార్ (రూ. 30 లక్షలు), అథర్వ అంకోలేకర్ (రూ. 30 లక్షలు), మయాంక్ రావత్ (రూ. 30 లక్షలు). రిటెన్షన్స్: అల్లా ఘజన్‌ఫర్, అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్), మిచెల్ శాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్‌టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (ట్రేడ్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్.

### ఢిల్లీ క్యాపిటల్స్ పూర్తి జట్టు ఇదే

బెన్ డకెట్ (రూ.2 కోట్లు), డేవిడ్ మిల్లర్ (రూ.2 కోట్లు), అకిబ్ నబీ (రూ.8.4 కోట్లు), పాథుమ్ నిశాంక (రూ.5 కోట్లు), లుంగి ఎంగిడి (రూ.2 కోట్లు), పృథ్వీ షా (రూ.75 లక్షలు), సాహిల్ పరేఖ్ (రూ.30 లక్షలు), కైల్ జేమిసన్ (రూ.2 కోట్లు). రిటెన్షన్స్: అభిషేక్ పోరెల్, అజయ్ మండల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, నితీష్ రాణా (ట్రేడ్), సమీర్ రిజ్వీ, టి. నటరాజన్, త్రిపురణ విజయ్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రాజ్ నిగమ్.

### కోల్‌కతా నైట్‌రైడర్స్ పూర్తి జట్టు ఇదే

కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు), ఫిన్ అలెన్ (రూ. 2 కోట్లు), తేజస్వి సింగ్ (రూ. 3 కోట్లు), మతీశ పతిరన (రూ.18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్ (రూ. 9.2 కోట్లు), టిమ్ సీఫెర్ట్ (రూ. 1.5 కోట్లు), ప్రశాంత్ సోలంకి (రూ. 30 లక్షలు), కార్తీక్ త్యాగి (రూ. 30 లక్షలు), రాహుల్ త్రిపాఠి (రూ. 75 లక్షలు), సార్థక్ రంజన్ (రూ. 30 లక్షలు), దక్ష్ కమ్రా (రూ. 30 లక్షలు), రచిన్ రవీంద్ర (రూ. 2 కోట్లు), ఆకాశ్ దీప్ (రూ. 1 కోటి).రిటెన్షన్స్: అజింక్య రహానె, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.

### లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పూర్తి జట్టు ఇదే

ముకుల్ చౌదరి (రూ.2.6 కోట్లు), వానిందు హసరంగా (రూ.2 కోట్లు), అన్రిచ్ నోకియా (రూ.2 కోట్లు), నమన్ తివారీ (రూ.కోటి), అక్షత్ రఘువంశీ (రూ.2.2 కోట్లు), జోష్ ఇంగ్లిస్ (రూ.8.6 కోట్లు). రిటెన్షన్స్: అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్, ఆకాశ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ (ట్రేడ్), అర్షిన్ కులకర్ణి, అవేశ్ ఖాన్, ఆయుష్ బదోని, దిగ్వేష్ రాఠీ, హిమ్మత్ సింగ్, మణిమారన్ సిద్ధార్థ్, మాథ్యూ బ్రీట్జ్కే, మయాంక్ యాదవ్, మహ్మద్ షమీ (ట్రేడ్), మిచెల్ మార్ష్, మోసిన్ ఖాన్, నికోలస్ పూరన్, ప్రిన్స్ యాదవ్, రిషభ్ పంత్, షాబాజ్ అహ్మద్.

### చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే

కార్తీక్ శర్మ (రూ. 14.20 కోట్లు), ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), అకీల్ హోసేన్ (రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), అమన్ ఖాన్ (రూ.40 లక్షలు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.75 లక్షలు), మాట్ హెన్రీ (రూ.2 కోట్లు), రాహుల్ చాహర్ (రూ.5.2 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), జాక్ ఫౌల్క్స్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అన్షుల్ కాంబోజ్, గుర్జప్నీత్ సింగ్, జేమీ ఓవర్టన్, ఎంఎస్ ధోనీ, ముకేష్ చౌదరి, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, రామకృష్ణ ఘోష్, సంజు శాంసన్ (ట్రేడ్), రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, శ్రేయస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.

---

## సూర్యకుమార్ ఒక్కడే ఒంటి చేత్తో సిరీస్‌లు గెలిపించగలడు

### శివం దూబే కీలక వ్యాఖ్యలు



మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ఉండగా టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. అందుకు కారణంగా ఇద్దరు స్టార్  బ్యాటర్లు వరుసగా విఫలం కావడమే. ముఖ్యంగా ఓపెనర్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లను వరుస వైఫల్యాలు వెంటాడుతున్నాయి. ఆల్ రౌండర్ శివమ్ దూబే, ఫామ్ లో లేని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మద్దతుగా నిలిచాడు. టీ20 కెప్టెన్ అయిన సూర్యకుమార్ మ్యాచ్ విన్నర్ అని.. అతడు ఒంటరిగా మ్యాచ్ గెలిపించగల బ్యాటర్ అని, సరైన సమయంలో ఫామ్ లోకి వస్తాడని దీమా వ్యక్తం చేశాడు. సూర్యకుమార్ చివరి టీ20 హాఫ్ సెంచరీ అక్టోబర్ 2024లో చేశాడు. ప్రపంచ కప్ నకు రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండటంతో స్కైపై ఒత్తిడి పెరుగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్ కు కొన్ని గంటల ముందు  దూబే మాట్లాడుతూ..  "సూర్యపై మాకు నమ్మకం ఉంది. అతడు ఒక్కడే 5 మ్యాచ్ లు గెలిపించగలడు.  ఫామ్ లో లేకపోతే అతను మంచి ఆటగాడు కాదని అనలేం. ఒంటి చేత్తో భారత్‌కు విజయాలు అందించగల టాలెంట్ అతడి సొంతం" అన్నాడు.  "అతను అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతడి గణాంకాలు చూస్తే మీకే తెలుస్తుంది. అవును, ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ పరుగులు బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. కానీ సరైన సమయంలో అతను ఫామ్ లోకి వస్తాడు. ఏ క్షణంలోనైనా బిగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. సూర్య ఓ యోధుడు. అతను పరుగులు చేసినా చేయకపోయినా, మంచి ఆటగాడు. ఎల్లప్పుడూ జట్టు కోసం ఏదైనా చేయాలనుకుంటాడు. అతను చాలా దూకుడుగా ఆడే బ్యాటర్, ఇంకా చెప్పాలంటే 360 డిగ్రీల బ్యాట్స్ మన్" అని శివం దూబే అన్నాడు. వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ కూడా ఫామ్ లో లేడు, కానీ అతడు సైతం బెస్ట్ ఓపెనర్, బెస్ట్ బ్యాటర్ అని శివం దూబే అతనిపై కూడా నమ్మకం ఉంచాడు. "శుభమన్ గిల్ ఒక మంచి ఆటగాడు. ఫామ్ ఉన్నా, లేకపోయినా అతని సగటు, స్ట్రైక్ రేట్ బాగుంటాయి. గత కొన్నేళ్లుగా గిల్ భారతదేశం కోసం మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. ఏ ప్లేయర్ కైనా ఆటలో హెచ్చు తగ్గులు సహజం. కానీ అతను భారతదేశపు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడన్నది వాస్తవం" అన్నాడు. దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ ఓడినా, వన్డే సిరీస్ నెగ్గి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్ లో 2-1తో టీమిండియా ఆధిక్యంలో ఉంది. నేడు లక్నో వేదికగా నాలుగో టీ20లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ భారత్ నెగ్గితే సూర్య సేన సిరీస్ సొంతం చేసుకుంటుంది.

---

## సీఎస్‌కే ఘోర తప్పిదం చేసింది

### మాజీ కెప్టెన్, తమిళనాడు క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్


ఐపీఎల్ 2026 మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఘోర తప్పిదం చేసిందని మాజీ కెప్టెన్, తమిళనాడు క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్ అన్నాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ అయిన ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తీసుకోకపోవడమే సీఎస్‌కే చేసిన అతిపెద్ద తప్పిదమని అభిప్రాయపడ్డాడు. మంగళవారం అబుదాబి వేదికగా జరిగిన మినీ వేలంలో రూ.43.40 కోట్ల భారీ పర్స్ మనీతో బరిలోకి దిగిన సీఎస్‌కే 9 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అనామక ఆటగాళ్లైన ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలను రూ.14.20 కోట్ల చొప్పున కొనుగోలు చేసిన సీఎస్‌కే.. రాహుల్ చాహర్‌ను రూ.5.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అకీల్ హోస్సేన్‌ను రూ.2 కోట్లకు కొన్న సీఎస్‌కే.. మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), సర్ఫరాజ్ ఖాన్(రూ.75 లక్షలు)లను తీసుకుంది. ముస్తాఫిజుర్ రెహ్మాన్ కోసం సీఎస్‌కే బాగానే ప్రయత్నించింది. రూ.9 కోట్ల వరకు బిడ్ వేసి వెనకడుగు వేసింది. దాంతో కేకేఆర్ రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను చేజిక్కించుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని క్రిష్ శ్రీకాంత్ తప్పుబట్టాడు. మతీష పతీరణను వదిలేసిన నేపథ్యంలో ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయాల్సిందని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. అతని కోసం రూ.15 కోట్లు ఖర్చు చేసినా ఏం అయ్యేది కాదని తెలిపాడు. తుది జట్టులో లేని ఆటగాడి కోసం రూ.14.20 కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారని అసహనం వ్యక్తం చేశాడు. 'ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయకుండా సీఎస్‌కే తప్పిదం చేసింది. పతిరణను వదిలేసినప్పుడు ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయాల్సింది. రూ.12, రూ.15 కోట్లకు వెళ్లినా బిడ్ వేయాల్సింది. అతనిలాంటి బౌలర్ సీఎస్‌కే చాలా అవసరం. వారికి ముస్తాఫిజుర్ లాంటి డెత్ బౌలర్ లేడు. భారీ ధరకు కొనుగోలు చేసిన కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్‌లో ఒకరు మాత్రమే తుది జట్టులో ఆడుతారు. అకీల్ హుస్సేన్‌ను తుది జట్టులో ఆడించాలి. అతను జడేజా తరహాలో బౌలింగ్ చేయగలడు. పవర్ ప్లేలో కూడా బౌలింగ్ చేయగలడు. నూర్ అహ్మద్‌పైనే పూర్తిగా ఆధారపడలేం. కాబట్టి అకిల్ హుస్సేన్‌ను తుది జట్టులో ఆడించాలి. ప్రశాంత్ వీర్ ఎలా బౌలింగ్ చేస్తాడో మనకు ఇంకా తెలియదు. ప్రస్తుతం సీఎస్‌కే కుర్రాళ్ల వైపు వెళ్తోంది. రాహుల్ చాహర్‌ను కొనుగోలు చేయడం కూడా మంచి ఎంపిక. అతను ఇప్పటికే తన సామర్థ్య ఏంటో చాటుకున్నాడు. ఐపీఎల్‌లో బాగా రాణించాడు. అతని తీరులో తేడా ఉండవచ్చు. కానీ చెడ్డ బౌలర్ కాదు. చెన్నైలాంటి పిచ్‌లపై అతను బాగా రాణిస్తాడు. గతంలో సీఎస్‌కేపై పంజాబ్ విజయంలో రాహుల్ చాహర్ కీలక పాత్ర  పోషించాడు. రాహుల్ చాహర్, నూర్ అహ్మద్ బాగా బౌలింగ్ చేస్తే ప్రత్యర్థి జట్లు ఇబ్బంది పడుతాయి.చెన్నై వేదికగా జరిగే మ్యాచ్‌ల్లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలి. రాహుల్ చాహర్, అఖిల్ హుస్సేన్‌లతో పాటు నూర్ అహ్మద్‌ను ఆడించాలి. అన్షుల్ కాంబోజ్‌ను పక్కనపెట్టాలి. శివమ్ దూబేను మూడో పేసర్‌గా ఉపయోగించుకోవాలి.'అని క్రిష్ శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు.

---

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 ప్లేస్ వరుణ్ చక్రవర్తిదే

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టి20 అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన బౌలింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆకట్టుకుంటున్నాడు. నిలకడగా రాణిస్తున్న అతను, డిసెంబర్ 17న విడుదలైన తాజా ఐసీసీ టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా తన కెరీర్‌లోనే అత్యుత్తమ రేటింగ్‌ను నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. తాజాగా విడుదలైన ఈ జాబితాలో వరుణ్ తన ఖాతాలో 36 రేటింగ్ పాయింట్లను జోడించుకుని, మొత్తం 818 కెరీర్ బెస్ట్ పాయింట్లను సాధించాడు. గత వారం సౌతాఫ్రికాతో జరిగిన రెండు టి20 మ్యాచ్‌లలో ఒక్కో మ్యాచ్‌లో రెండేసి వికెట్లు (మొత్తం 4 వికెట్లు) తీయడం అతను ఈ ఘనత సాధించడానికి దోహదపడింది. 818 రేటింగ్ పాయింట్లతో వరుణ్ చక్రవర్తి ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. పురుషుల టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టాప్-10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ బౌలర్‌గా వరుణ్ నిలిచాడు. ఈ ఆల్-టైమ్ బెస్ట్ రేటింగ్స్ జాబితాలో అతను ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో పాకిస్తాన్ మాజీ పేసర్ ఉమర్ గుల్ 865 రేటింగ్‌తో మొదటి స్థానంలో ఉండగా, వరుణ్ తన ప్రదర్శనతో తబ్రేజ్ షమ్సీ (827), రషీద్ ఖాన్ (828), సునీల్ నరైన్ (832) వంటి దిగ్గజాల సరసన నిలిచాడు. అంతేకాకుండా పాకిస్తాన్ స్టార్ షాదాబ్ ఖాన్ (811), శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా (809) కంటే మెరుగైన రేటింగ్‌ను వరుణ్ సొంతం చేసుకున్నాడు. వరుణ్ చక్రవర్తి ఇప్పుడు తన తదుపరి లక్ష్యంగా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది సాధించిన 822 రేటింగ్ పాయింట్లపై దృష్టి సారించాడు. ఈ వారంలో జరగబోయే మ్యాచ్‌లలో గనుక అతను మెరుగైన ప్రదర్శన కొనసాగిస్తే, అఫ్రిదిని అధిగమించి ఆల్-టైమ్ టాప్-10 జాబితాలో 7వ స్థానానికి చేరుకునే అవకాశం ఉంది.






# వారణాసి సెట్స్‌కు వస్తా

## రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.

# బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

## హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.




# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.




# యువదర్శకుడు కెకె కన్నుమూత

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.






# మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

# రొమ్ము క్యాన్సర్ మహిళలకు ఆపరేషన్లు

## సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం

ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న 500 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం 500కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. 500 మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# అమరావతిలో గణతంత్ర వేడుకలు

**వేదిక మార్చిన ఏపీ ప్రభుత్వం**

**హైకోర్టు సమీపంలోని 20 ఎకరాల్లో ఏర్పాట్లు**

**సీఆర్డీఏకు కీలక ఆదేశాలు**



**అమరావతి, డిసెంబర్ 18 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా ఈసారి రిపబ్లిక్ డే (గణతంత్ర దినోత్సవ) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ వేడుకలను, ఈసారి రాజధాని ప్రాంతంలోనే జరపాలని నిర్ణయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజధాని అమరావతిలోని హైకోర్టుకు సమీపంలో ఉన్న సుమారు 20 ఎకరాల విశాలమైన స్థలాన్ని ఈ వేడుకల కోసం ప్రభుత్వం ఎంపిక చేసింది. పరేడ్ నిర్వహణకు, వివిధ శాఖల శకటాల ప్రదర్శనకు మరియు అతిథులు, ప్రజలు కూర్చోవడానికి వీలుగా ఈ స్థలాన్ని అభివృద్ధి చేయనున్నారు. వేడుకల నిర్వహణకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఆర్డీఏ అధికారులను ఆదేశించింది. మైదానాన్ని సిద్ధం చేయడం, రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం మరియు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా విజయవాడలోని స్టేడియంకే పరిమితమైన ఈ అధికారిక వేడుకలను, ఇప్పుడు రాజధాని అమరావతికి తరలించడం ద్వారా రాజధాని అభివృద్ధిపై ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంటోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంత ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# ట్రైనీ కానిస్టేబుళ్లకు సీఎం చంద్రబాబు 'బంపర్ ఆఫర్'

**స్టైఫండ్ భారీ పెంపు!**

**రూ. 4,500 నుంచి ఒకేసారి రూ. 12,500కి పెంచుతూ నిర్ణయం**

**వేదికపైనే పవన్ కళ్యాణ్, డీజీపీతో చర్చించి ప్రకటన**



**అమరావతి, డిసెంబర్ 18 (సమయం న్యూస్):**

రాష్ట్ర పోలీస్ శాఖలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన తీపి కబురు అందించారు. వారి ఆర్థిక వెసులుబాటును దృష్టిలో ఉంచుకొని, స్టైఫండ్‌ను ఒకేసారి దాదాపు మూడు రెట్లు పెంచుతున్నట్లు ప్రకటించారు. అమరావతిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, ట్రైనీ కానిస్టేబుళ్ల చిరకాల వాంఛను వేదికపైనే నెరవేర్చారు. ఈ నిర్ణయం తీసుకోవడంలో సీఎం చంద్రబాబు తనదైన శైలిలో వ్యవహరించారు. వేదికపైనే ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో అప్పటికప్పుడు సంప్రదింపులు జరిపారు. ప్రస్తుతమున్న స్టైఫండ్ ఏమాత్రం సరిపోదని భావించిన సీఎం, దానిని పెంచాల్సిన ఆవశ్యకతపై వారితో చర్చించి వెంటనే ప్రకటన చేశారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు నెలకు కేవలం రూ. 4,500 మాత్రమే స్టైఫండ్‌గా అందుతోంది. ఈ మొత్తాన్ని ఏకంగా రూ. 12,500కు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల వేలాది మంది ట్రైనీ కానిస్టేబుళ్లకు ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది. ముఖ్యమంత్రి నోట స్టైఫండ్ పెంపు ప్రకటన రాగానే సభా ప్రాంగణం ఒక్కసారిగా కేరింతలతో మారుమోగింది. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లు తమ ఆనందాన్ని ఆపుకోలేక ఈలలు, చప్పట్లతో తమ కృతజ్ఞతలు తెలిపారు. అప్పటికప్పుడు సమస్యను గుర్తించి, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల పట్ల ట్రైనీలు హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో కొత్తగా చేరుతున్న వారి సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ నిర్ణయం నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ లోగో జాకెట్ ఆవిష్కరణ

**'సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా ప్రత్యేక లోగో**

**ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఉర్దూ వారోత్సవాల పోస్టర్ విడుదల**



**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ (స్వర్ణోత్సవాల)ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్' వేడుకల లోగో జాకెట్‌ను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం ఆవిష్కరించారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, ఉర్దూ భాషా సంస్కృతిని కాపాడుకోవడంలో అకాడమీ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. 50 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని, ఈ స్వర్ణోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం సాగుతున్న 'ఉర్దూ వారోత్సవాల'లో భాగంగా ఈ లోగో జాకెట్లను అధికారులకు మరియు ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఉర్దూ భాషా ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ మహోత్సవం ఎంతో దోహదపడుతుందని చైర్మన్ ఫారూక్ షుబ్లీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. అకాడమీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఇంధన శాఖలో రూ. 10.58 లక్షల కోట్ల పెట్టుబడులు

- **45 రోజుల్లోగా ప్రాజెక్టులు గ్రౌండింగ్ కావాలి!**
- **జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎస్ కె.విజయానంద్ ఆదేశం**
- **2.48 లక్షల మందికి ఉపాధి అవకాశాలు**



**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

రాష్ట్ర ఇంధన రంగంలో పెట్టుబడుల వరద పారుతోంది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారబోతోందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సిఎస్ కె.విజయానంద్ పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఇంధన శాఖకు సంబంధించిన పెట్టుబడుల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. భాగస్వామ్య సదస్సుకు ముందే ఇంధన శాఖకు సంబంధించి సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి, హైడ్రోజన్ మరియు రూఫ్ టాఫ్ సోలార్ విభాగాల్లో మొత్తం 102 ప్రాజెక్టులు మంజూరయ్యాయని సిఎస్ వివరించారు. వీటిలో ఇప్పటికే 21 ప్రాజెక్టులు గ్రౌండ్ కాగా, 16 ప్రాజెక్టులకు భూమి కేటాయింపు పూర్తయింది. మరో 45 ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుండగా, 20 ప్రాజెక్టులు డిపిఆర్ మరియు ఫిజిబిలిటీ స్టడీ దశలో ఉన్నాయన్నారు. 18,394 మెగావాట్ల విండ్, 31,944 మెగావాట్ల సోలార్ విద్యుత్ మరియు 36,210 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు ఇందులో ఉన్నట్లు తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా ఇంధన శాఖ మరిన్ని భారీ ఒప్పందాలను కుదుర్చుకుందని విజయానంద్ తెలిపారు. కొత్తగా 50 ప్రాజెక్టులకు సంబంధించి అవగాహనా ఒప్పందాలు జరిగాయని, వీటి విలువ రూ. 4.54 లక్షల కోట్లు ఉంటుందని, 2.48 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ భారీ ప్రాజెక్టులకు మొత్తం 6.85 లక్షల ఎకరాల భూమి అవసరం కానుంది. ఇందులో 1,47,339 ఎకరాల రెవెన్యూ భూమి కావాల్సి ఉండగా, ఇప్పటికే 38 వేల ఎకరాలను కేటాయించినట్లు సిఎస్ తెలిపారు. మిగిలిన భూమిని సత్వరమే కేటాయించాలని, అలాగే లీజు ప్రాతిపదికన అవసరమైన భూమిని నెడ్క్యాప్ ద్వారా తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ రాబోయే 45 రోజుల్లోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి వర్యులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారని విజయానంద్ కలెక్టర్లకు గుర్తు చేశారు. పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న భూసేకరణ మరియు ఇతర సాంకేతిక సమస్యలను జిల్లా కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# 21 లక్షల మంది 'లక్షపతి దీదీలు'

- **మహిళా సాధికారతకు 'సెర్ప్' వినూత్న పథకాలు!**
- **జిల్లా కలెక్టర్ల సమావేశంలో నివేదిక సమర్పించిన సెర్ప్ కార్యదర్శి వి. కరుణ**
- **రూ. 34 వేల కోట్ల రుణాలు మంజూరు**



**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

రాష్ట్రంలోని గ్రామీణ మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చడమే లక్ష్యంగా, 'స్వర్ణాంధ్ర విజన్ 2047' సాధనలో భాగంగా సెర్ప్ వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సెర్ప్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ శ్రీమతి వి. కరుణ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సాధించిన పురోగతిని వివరించారు. వచ్చే ఏడాది నాటికి 21.11 లక్షల మంది పొదుపు సంఘాల మహిళలను 'లక్షపతి దీదీలు'గా (ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం పొందేలా) తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి సెర్ప్ చేపట్టిన ఆర్థిక చర్యలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి: మొత్తం రూ. 45,000 కోట్ల మైక్రో క్రెడిట్ ప్లాన్ (వీఝా) లక్ష్యం కాగా, ఇప్పటివరకు 83 లక్షల మంది మహిళలకు రూ. 34,000 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. డిజిటల్ వ్యవస్థ ద్వారా పారదర్శకత పెంచడమే కుండా, 17,600 నకిలీ సంఘాలను, 4.96 లక్షల నకిలీ సభ్యులను గుర్తించి తొలగించారు. అత్యవసర అవసరాల కోసం 48 గంటల్లోనే రుణాలు ఇచ్చే 'స్త్రీనిధి' ద్వారా ఇప్పటివరకు రూ. 5,087 కోట్లు పంపిణీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు పలు కొత్త యూనిట్లను సెర్ప్ ప్రోత్సహిస్తోంది: ఈజీమార్ట్ దీదీలు: ఇప్పటివరకు 924 స్టోర్లు ప్రారంభమయ్యాయి. ఒక్కో యూనిట్ ద్వారా ఏడాదికి రూ. 4 లక్షల నుండి 5 లక్షల వరకు ఆదాయం లభిస్తోంది. 1,250 యూనిట్ల లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 250 యూనిట్లు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా కూడా రూ. 5 లక్షల పైగా వార్షిక ఆదాయం అందుతోంది. 92 యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయి. ఒక్కో యూనిట్‌కు రూ. 2.5 లక్షల పెట్టుబడితో రూ. 5 లక్షల ఆదాయం వస్తోంది. వీటితో పాటు హ్యాండ్లూమ్ క్లస్టర్లు, మిల్లెట్ (చిరుధాన్యాల) యూనిట్లు, ఎగ్ కార్ట్ వంటి పథకాలు అమలులో ఉన్నాయి. మహిళల ఆదాయ వనరులను పెంచేందుకు బాంబూ, మిల్లెట్, మొరింగా (మునగ) మిషన్లను సెర్ప్ విజయవంతంగా నిర్వహిస్తోంది. సుమారు 11,000 మందికి పైగా మహిళలు 463 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీరికి కార్పొరేట్ సంస్థలతో బైబ్యాక్ (తిరిగి కొనుగోలు) ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా మార్కెటింగ్ భరోసా కల్పించారు. అలాగే మత్స్యరంగంలో కూడా మహిళల భాగస్వామ్యం పెంచేందుకు 'సెర్ప్-ఫిషరీస్ కన్వర్జెన్స్' ప్లాన్ సిద్ధం చేశారు. పొదుపు సంఘాల సమావేశాలను క్రమబద్ధీకరించేందుకు సెర్ప్ ఆధునిక సాంకేతికతను వాడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 8.32 లక్షల సమావేశ స్థలాలను జియోఫెన్స్ చేశారు. ఫలితంగా నవంబర్ 2025 నాటికి 98.52% సమావేశాలు విజయవంతంగా జరిగాయని, హాజరు శాతం 80%కి పెరిగిందని కార్యదర్శి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు ఈ కార్యక్రమాలు వెన్నెముకగా నిలుస్తాయని, మహిళల ఆర్థిక సాధికారతతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పట్టు రైతులకు 'కూటమి' భరోసా

**పెండింగ్ నిధుల విడుదలతో పట్టు పరిశ్రమకు ఊపిరి!**

**రూ. 14 కోట్ల రాష్ట్ర వాటా నిధులు విడుదల**

**13,663 మంది రైతులకు నేరుగా లబ్ధి**

**మంత్రి అచ్చెన్నాయుడు**

**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

రాష్ట్రంలోని పట్టు (సిల్క్) రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మూలనపడ్డ పట్టు పరిశ్రమకు కొత్త ఊపిరి పోశామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర వాటా నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.



'సిల్క్ సమగ్రఉ2' పథకం కింద 2023ఉ24 మరియు 2024ఉ25 సంవత్సరాలకు సంబంధించి పట్టు పరిశ్రమల శాఖకు రాష్ట్ర వాటా (మ్యాచింగ్ స్టేట్ షేర్) కింద రూ. 14 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. విడుదలైన మొత్తంలో రూ. 13.75 కోట్లకు సంబంధించిన బిల్లులను గుంటూరు పే అండ్ అకౌంట్స్ కార్యాలయం ద్వారా లబ్ధిదారులకు నేరుగా చెల్లించడం విజయవంతంగా పూర్తయిందని చెప్పారు. 2021ఉ22 సంవత్సరం నుంచి గత ప్రభుత్వం నిలిపివేసిన నిధులను కూడా ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసిందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ నిధుల విడుదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13,663 మంది సిల్క్ రైతులకు లబ్ధి చేకూరిందని మంత్రి వివరించారు. ఈ నిధులు కింది విభాగాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. మల్బరీ తోటల పెంపకానికి కావాల్సిన సహాయం, పట్టు పురుగుల పెంపక షెడ్లు, కిసాన్ నర్సరీలు, రీలింగ్ పరికరాల సరఫరా, ట్విస్టింగ్ యూనిట్లు, బేసిన్ మౌంటెడ్ రీలింగ్ యూనిట్లు, ప్రైవేట్ గ్రైనేజ్‌ల స్థాపన, డిస్ఇన్‌ఫెక్టెంట్ల సరఫరా తదితర వాటి వివరాలు తెలియజేశారు. "మా ప్రభుత్వం మాటలకే పరిమితం కాదు, చేతల ప్రభుత్వం" అని మంత్రి అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సకాలంలో నిధులు అందకపోవడం వల్ల పట్టు రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తాము గుర్తించామని, ఇప్పుడు నిధుల విడుదలతో ఈ రంగంలో కొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. భవిష్యత్తులో కూడా పట్టు రైతులకు, పట్టు రీలర్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి ఆదాయం పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన భరోసా ఇచ్చారు.

# అన్ని ఫైళ్లూ ఇక ఈ-ఫైళ్లే

**ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి పలకండి**

**ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని**

**జనవరి 15 నుంచి అన్ని సేవలు ఆన్‌లైన్**

**'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌కు తొలి ప్రాధాన్యత!**



**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

రాష్ట్రంలో పాలనను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు డిజిటల్ విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాల్లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇకపై భౌతిక (ఫిజికల్) ఫైళ్ల విధానాన్ని పూర్తిగా పక్కనపెట్టి, వంద శాతం ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేయాలని ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డిజిటల్ గవర్నెన్స్ రోడ్ మ్యాప్‌ను వివరించారు. జనవరి 15వ తేదీ నుండి ప్రభుత్వం అందించే అన్ని సేవలను ఆన్‌లైన్ ద్వారానే అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మనమిత్ర ద్వారా సర్టిఫికెట్లు పొందడం, పన్నులు, బిల్లుల చెల్లింపులు ఎంత సులభమో ప్రజలకు వివరించేలా జిల్లాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీల్లో వ్యక్తిగతమైన, ఆర్థికేతర సమస్యలను (ఉదాహరణకు సర్టిఫికెట్లు, చిన్నపాటి అనుమతులు) తక్షణమే పరిష్కరించాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో జరుగుతున్న జాప్యంపై దృష్టి సారించాలని కోరారు. ఆర్టీజీఎస్‌లో 'డేటా లేక్' సిద్ధంగా ఉందని, పాలనను సులభతరం చేసేందుకు 98 రకాల 'యూస్ కేసెస్' రూపొందిస్తున్నట్లు తెలిపారు. 'అవేర్' వ్యవస్థ ద్వారా భూగర్భ జలాలు, వాతావరణ మార్పులు, మట్టి ఆరోగ్యం వంటి అంశాలను రియల్ టైమ్‌లో పరిశీలిస్తూ, తదనుగుణంగా రైతులు మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్లకు సూచించారు.

# మచిలీపట్నంలో 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'

వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన లోకేష్, పీవీఎన్ మాధవ్

కూటమి నేతల ఐక్యతతో బస్సు యాత్రకు ఘనస్వాగతం

హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో పండుగ వాతావరణం

**మచిలీపట్నం, డిసెంబర్ 18 (సమయం న్యూస్):**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సాగుతున్న 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర' బుధవారం మచిలీపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా తెలుగుదేశం మరియు భారతీయ జనతా పార్టీ నేతలు భారీ ఎత్తున పాల్గొని యాత్రకు ఘనస్వాగతం పలికారు. యాత్రలో భాగంగా మచిలీపట్నం హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి సేవలను వారు స్మరించుకున్నారు. అనంతరం సభా వేదిక వద్దకు చేరుకున్న నేతలకు కార్యకర్తలు జయజయధ్వానాల మధ్య స్వాగతం పలికారు. ఈ బస్సు యాత్రలో కూటమి నేతల మధ్య ఉన్న సమన్వయం స్పష్టంగా కనిపించింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎలా కృషి చేస్తున్నాయో ఈ యాత్ర ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు: సుజనా చౌదరి, బోడే ప్రసాద్. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు. జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బీజేపీ, టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యాత్ర ద్వారా అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలను, ప్రధాని మోదీ దార్శనికతను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు నేతలు వెల్లడించారు.



# కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు

డీఈఓ రేణుక

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



**ఒంగోలు, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితానికి పునాది అని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువును భారంలా భావించి కష్టపడి కాకుండా, నేర్చుకోవాలనే ఆసక్తితో ఇష్టపడి చదవాలని ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిని శ్రీమతి సి.వి. రేణుక అన్నారు. బుధవారం స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో 'మాస్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డి.ఈ.ఓ మాట్లాడుతూ.. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, నిరంతర కృషి ద్వారా విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన ఆమె, చదువుపై వారికున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి మాస్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. సంస్థ అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ.. 'విద్య మరియు సమాజం మీద అంబేద్కర్ గారి ఆలోచనా విధానం' అనే అంశంపై నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని ఎం. మేఘన, ద్వితీయ బహుమతిని అపెక్స్ స్కూల్ విద్యార్థిని పి. భారతి, తృతీయ బహుమతిని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని టి. బాల భవ్యశ్రీ కైవసం చేసుకున్నారని వివరించారు. విజేతలతో పాటు ప్రతిభ కనబరిచిన మరో 10 మంది విద్యార్థులకు ప్రోత్సాహక (కన్సోలేషన్) బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు జోసెఫ్, ఐ. రవికుమార్, ప్రశాంత్ మరియు పలువురు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణిగుంటకు చేరుకున్న రాష్ట్రపతి

విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్

తిరుపతి మీదుగా వేలూరుకు ప్రయాణం.. స్వర్ణ దేవాలయాన్ని సందర్శించనున్న రాష్ట్రపతి



**రేణిగుంట, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. తమిళనాడులోని వేలూరు పర్యటనలో భాగంగా తిరుపతికి వచ్చిన ఆమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఘన స్వాగతం పలికారు. ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకున్న రాష్ట్రపతికి విమానాశ్రయ రన్ వే వద్ద గవర్నర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎమ్. హరి జవహర్ లాల్: ఎక్స్ అఫీషియో సెక్రెటరీ (రెవెన్యూ అండ్ ఎండోమెంట్స్), షేమూసి: డీఐజీ (అనంతపురం రేంజ్), నారపురెడ్డి మౌర్య, తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విమానాశ్రయ అధికారులతో మరియు గవర్నర్‌తో కొద్దిసేపు ముచ్చటించిన అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉదయం 10:40 గంటలకు రేణిగుంట నుండి తమిళనాడులోని వేలూరుకు బయలుదేరి వెళ్లారు. అక్కడ ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణి స్వర్ణ దేవాలయాన్ని ఆమె సందర్శించనున్నారు. రాష్ట్రపతి రాకను పురస్కరించుకొని రేణిగుంట విమానాశ్రయం మరియు తిరుపతి పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఏపీలో పీజీ మెడికల్ సీట్ల పెంపు

కొత్తగా 36 సీట్లకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్!

మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో పెరిగిన అవకాశాలు

5 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు లబ్ధి

**అమరావతి, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీజీ వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, రాష్ట్రంలోని ఐదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా 36 పీజీ మెడికల్ సీట్లను జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసింది. దీనితో తొలి విడతలో వచ్చిన 60 సీట్లతో కలిపి, మొత్తం పీజీ సీట్ల సంఖ్య 96కు చేరుకుంది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఐదు కళాశాలలకు సీట్ల కేటాయింపు ఇలా ఉంది: ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల: 12 సీట్లు, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల: 08 సీట్లు, విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల: 08 సీట్లు, రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల: 04 సీట్లు, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల: 04 సీట్లు పెరిగాయి. కొత్త కళాశాలల్లో పీజీ కోర్సులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఫ్యాకల్టీ నియామకాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్ఎంసీ అధికారులతో సంప్రదింపులు జరిపి, రాష్ట్ర అవసరాలను వివరించడంతో ఈ అదనపు సీట్ల మంజూరు సాధ్యమైంది. డీఎంఈ అధికారుల సూచనల మేరకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పంపిన దరఖాస్తులను ఎన్ఎంసీ క్షుణ్ణంగా పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. మౌలిక వసతుల మెరుగుదల మరియు నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం వల్లే తక్కువ సమయంలోనే మరిన్ని సీట్లు సాధించగలిగామని అధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగడమే కాకుండా, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.



# దేశవ్యాప్తంగా ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం

ఢిల్లీ మహాసభలో కీలక తీర్మానం

అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 5 విజ్ఞప్తులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

గాన గంధర్వ, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని న్యూఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ భవన్ వేదికగా 14వ జాతీయ మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆది లీలా ఫౌండేషన్ మరియు ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ఘంటసాల సంగీత వైభవాన్ని, సాంస్కృతిక చైతన్య ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలని తీర్మానించారు. వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్మ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలు కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు: తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయులు పద్మశ్రీ ఘంటసాల మరియు పద్మశ్రీ ఎన్టీఆర్ గారికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రకటించాలని డిమాండ్ చేశారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఘంటసాల గారి 25 అడుగుల భారీ విగ్రహాన్ని, కళాక్షేత్రాన్ని నిర్మించాలని కోరారు. అమరావతి ట్యాంక్ బండ్ వద్ద తెలుగుజాతి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలో భాగంగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి తనికెళ్ల పార్థసారథి ఘంటసాల జీవిత గాన వైభవాన్ని కొనియాడగా, ఉపాధ్యక్షులు చిట్టిబాబు తెలుగు భాషా అభివృద్ధిలో ఆయన పాత్రను వివరించారు. అనంతరం జరిగిన సంగీత విభావరీ కార్యక్రమంలో గాయనీ గాయకులు ఘంటసాల ఆలపించిన సోలో గీతాలు, సుశీల, జానకి గారితో పాడిన యుగళ గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. చిన్నపిల్లల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం ఎంపీ అప్పలనాయుడు జాతీయ మహాసభల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. న్యూఢిల్లీ హైకోర్టు జడ్జి పాహుజా, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి తేజాల్ప్ సింగ్, సైబర్ క్రైమ్ ఏసీపి రతన్ లాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశ విదేశాల్లోని ప్రవాస ఆంధ్రుల కేంద్రాల్లో కూడా ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమాన్ని విస్తరింపజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# దస్త్రాల పరిష్కారంలో కృష్ణా జిల్లా నంబర్ వన్

- కలెక్టర్ డీకే బాలాజీని అభినందించిన సీఎం చంద్రబాబు
- కొన్ని గంటల్లోనే ఈ-ఆఫీస్ ఫైళ్ల క్లియరెన్స్
- సుపరిపాలనలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అగ్రస్థానం

**మచిలీపట్నం, డిసెంబర్ 17 (సమయం న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కారంలో మరియు పాలనాపరమైన దస్త్రాల (ఫైళ్ల) క్లియరెన్స్‌లో కృష్ణా జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. బుధవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పనితీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. గత మూడు నెలలుగా జిల్లాల వారీగా ఈ-కార్యాలయ దస్త్రాల పరిష్కారాన్ని ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలోని నలుగురు కలెక్టర్లు ఒక రోజు కంటే తక్కువ సమయంలోనే ఫైళ్లను పరిష్కరిస్తుండగా, అందులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొన్ని గంటల వ్యవధిలోనే దస్త్రాలను క్లియర్ చేస్తూ



రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. సమావేశంలో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై చర్చ వచ్చినప్పుడు కలెక్టర్ డీకే బాలాజీ ఒక కీలక ప్రతిపాదనను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. రీ-సర్వే మరియు గ్రౌండ్ ట్రూతింగ్ కోసం వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ఉదయమే క్షేత్రస్థాయికి వెళ్తుంటారని, అటువంటి వారికి కార్యాలయ హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యాలయానికి రాకుండా ఎగ్గొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూనే, క్షేత్ర పర్యటనలకు వెళ్లే సిబ్బందికి హాజరు నుండి మినహాయింపు ఇచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్‌ను సీఎం ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల స్థితిగతులపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది జూన్ 1న జిల్లాలో భూగర్భ జలాలు 9.45 మీటర్ల లోతులో ఉండగా, నవంబర్ 25 నాటికి అది 7.69 మీటర్లకు మెరుగుపడటం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. బాపులపాడు, గన్నవరం వంటి అప్‌ల్యాండ్ మండలాల్లో నీటి మట్టం పెంచేందుకు పంచాయతీరాజ్ శాఖతో కలిసి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, వచ్చే మూడు నెలల్లో ఈ మండలాల్లో భూగర్భ జలాల పెంపునకు కచ్చితమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం కలెక్టరేట్ నుండి ఈ కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా సాధించిన ఈ గుర్తింపు పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.